# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :88 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 28-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## గ్రూప్–1 ప్రిలిమినరీ వాయిదా లేదు: టీఎస్‌పీఎస్సీ

హైదరాబాద్: గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షను వాయిదా వేసే ప్రసక్తే లేదని టీఎస్‌పీఎస్సీ తేల్చింది. ఇప్పటికే పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాయి. జూన్ 9న పరీక్ష నిర్వహించేందుకు జూన్ 1 నుంచే హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలో గ్రూప్–1 ఉద్యోగాల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదలైన వెంటనే లోక్‌సభ ఎన్నికలొచ్చాయి. ఈ ఎన్నికల ప్రక్రియ ముగుస్తున్న నేపథ్యంలోనే ఖమ్మం–వరంగల్–నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎన్నికలు వచ్చాయి.దీనితో పాటు గ్రూప్–1 కోసం దరఖాస్తులు చేసుకున్న వారిలో నిరుద్యోగులతో పాటు ఇన్‌వెస్ట్‌మెంట్ ఉద్యోగులు కూడా అధిక సంఖ్యలో ఉన్నారు. ఇన్ సర్వీస్ ఉద్యోగులు ఎన్నికల విధుల్లో తప్పనిసరిగా పాల్గొనాల్సి వచ్చింది. నిరుద్యోగులది కూడా అదే పరిస్థితి. ఎన్నికల వేళ ప్రిపేర్ కాలేదని, ప్రచారంలో పాల్గొన్న దాఖలాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈక్రమంలోనే ప్రిమినరీ పరీక్షలను కనీసం రెండు నెలలు వాయిదా వేసి, మీకు న్యాయం చేయాలని టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సెక్రటరీలను గ్రూప్–1 అభ్యర్థులు నిర్ణయించారు.

# సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు కొత్త లుక్.. సీఎం రేవంత్



హైదరాబాద్,రిజిస్ట్రేషన్లకు వచ్చే వాళ్లు కూర్చోడానికి కుర్చీలు లేకుండా.. చెట్ల కింద, నీడ దొరికిన చోట నిరీక్షించే పరిస్థితి ఇకపై ఉండకూడదని సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో అన్నారు. రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. సోమవారం అధికారులతో జరిగిన సమీక్షలో ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 144 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులున్నాయి. వీటిలో 38 ఆఫీసులు మాత్రమే సొంత భవనాల్లో ఉన్నాయి. ఆదిలాబాద్ లో బోథ్, మేడ్చల్ జిల్లా షామీర్? పేట సబ్? రిజిస్ట్రార్ ఆఫీసులు ఎన్నికల కోడ్ తర్వాత ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి.

**అద్దె భవనాల్లో 104 ఆఫీసులు..**

ఇక.. మిగతా 104 ఆఫీసులు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. 52చోట్ల ఆఫీసులకు అవసరమయ్యే భవనాల నిర్మాణానికి ప్రభుత్వ భూమి కూడా కేటాయించారు. భూములు రెడీగా ఉన్న చోట వీలైనంత త్వరగా మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులను నిర్మించాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. మిగతా 52 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సరిపడే స్థలాలను అన్వేషించాలని, పబ్లిక్ యుటిలిటీ కింద సేకరించిన స్థలాలు అందుబాటులో ఉంటే.. అక్కడే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కాగా, మొదటి దశలో ఆదాయం ఎక్కువగా తెచ్చిపెడుతున్న రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల నిర్మాణాలకు ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించారు.


**పరిసరాలు ఆహ్లాదంగా ఉండేలా..**

సబ్? రిజిస్ట్రార్? ఆఫీసులకు వచ్చే క్రయ విక్రయదారులు తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసేంత సేపు మంచి ఆతిథ్యమిచ్చే, ఆహ్లాదంగా ఉండే కార్పొరేట్ లుక్, వెయిటింగ్ హాల్, డ్రింకింగ్ వాటర్, కెఫేటేరియా లాంటి అన్ని సదుపాయాలుండాలని, అవన్నీ ఉండేలా అధునాతన నిర్మాణాలు చేపట్టాలని సీఎం సూచించారు. ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరిగే చోట సిబ్బంది కొరత లేకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఆదాయం తక్కువగా ఉన్న జిల్లాల ఆఫీసుల నుంచి ఎక్కువ పని ఉన్న చోటికి సిబ్బందిని సర్దుబాటు చేయాలని ఆదేశించారు.

**టీజీ లోగో పై రుద్ర రాజేష్ తో రేవంత్ చర్చలు**

తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారులు రుద్ర రాజేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ పలు నమూనాలను పరిశీలించారు. తుది నమూనాపై సీఎం పలు సూచనలు చేశారు. ఇప్పటికే తెలంగాణ కోడ్ టీఎస్ స్థానంలో టీజీని తీసుకొచ్చారు. టీఎస్ స్థానంలో టీజీని అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, ఇతర అధికారిక కమ్యూనికేషన్‌లు కూడా టీఎస్‌కు బదులుగా తెలంగాణ కోడ్‌ను టీజీగా ఉపయోగిస్తున్నాయి. లెటర్‌హెడ్‌ల నివేదికలు, నోటిఫికేషన్‌లు, అధికారిక వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ బయోస్, ఇతర అధికారిక వెబ్‌సైట్‌లు ఆన్‌లైన్ బయోస్‌లో టీజీ గా మార్చేశారు.

# మోడీ వరుస ఇంటర్వ్యూలు దేనికి నిదర్శనం?



న్యూఢిల్లీ,దేశ ప్రధానిగా పదేళ్లు వ్యవహరించిన నరేంద్రమోడీ.. గతంలో ఎప్పుడూ చేయని పనులు.. ఆయన నుంచి ఏ మాత్రం ఆశించని పనులు చేయటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సాధారణంగా ప్రధానమంత్రులు ఎవరైనా సరే.. మీడియాతోనూ.. మీడియాకు సంబంధించిన కొందరితోనూ టచ్ లో ఉంటారు. కనీసం ఏడాదిలో ఒకసారైనా విలేకరుల సమావేశాన్ని నిర్వహిస్తుంటారు. కానీ.. మోడీ అందుకు భిన్నం. ఆయన ఎప్పుడూ ప్రత్యేకంగా ఒక విలేకరుల సమావేశాన్ని నిర్వహించటం కనిపించదు. అంతేకాదు.. తన విదేశీ పర్యటనల సందర్భంగా మీడియా ప్రతినిధులను తనతో తీసుకెళ్లే సంప్రదాయానికి ఆయన ఎప్పుడో మంగళం పాడేశారు.ప్రధానమంత్రి విదేశీ పర్యటనల సందర్భంగా ఏం జరుగుతుందన్న విషయాన్ని ప్రత్యక్షంగా చూసే అవకాశాన్ని సీనియర్ జర్నలిస్టులకు ఇవ్వటం నరేంద్ర మోడీకి ఇష్టం లేకపోవచ్చు. లేదంటే.. అనవసరమైన ఖర్చుగా ఆయన భావిస్తూ ఉండొచ్చు. మొత్తంగా మీడియాకు తనకు మధ్య దూరం ఉండాలని నరేంద్ర మోడీ ఆశించొచ్చు. కారణం ఏదైనా కానీ.. మీడియాను తనకు దగ్గరగా రాకుండా ఉండేలా చేయటం మాత్రం కామన్ గా చెప్పాలి.అలాంటి మోడీ.. రొటీన్ కు భిన్నంగా వ్యవహరిస్తూ ఉండటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. గతంలో ఎప్పుడూ లేని రీతిలో ఆయన ఈసారి సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. సాధారణంగా ఆయన విదేశీ మీడియా సంస్థలకు చెందిన కొందరితోనూ.. స్వదేశంలోనూ ఎంపిక చేసుకున్న ఇద్దరు ముగ్గురితో మినహా మాట్లాడటానికి మక్కువ చూపటం కనిపించదు.అందుకు భిన్నంగా తన వాణిని.. వాదనను దేశ ప్రజలందరికి తెలిసేలా చేయటం కోసం ఆయన తెగ ప్రయత్నిస్తున్నారు. జాతీయ స్థాయి మీడియా సంస్థలు మాత్రమే కాదు.. ప్రాంతీయంగా కూడా పేరున్న సంస్థలు కొన్నింటిని ప్రత్యేకంగా ఎంపిక చేసుకొని స్పెషల్ ఇంటర్వ్యూలు ఇవ్వటం చూస్తున్నాం. చూస్తుండగానే.. అదో పరంపరగా మారింది. లెక్కకు మిక్కిలి అన్న చందంగా ఆయన ఇంటర్వ్యూల ప్రవాహం సాగుతోంది. అన్నింటిలోనూ ఒకటే లెక్క. ఆయన చెబుతుంటారు. ఆయన్ను ప్రశ్నలు అడగాల్సిన వారు అడగకుండా ఆయన చెప్పింది రాసుకుంటూనో.. రికార్డు చేసుకుంటూనో ఉండివాల్సింది.సూటిగా ప్రశ్నలు అడిగే అవకాశం ఇవ్వని మోడీ.. ఒకవేళ అలాంటి పరిస్థితి అనుకోకుండా ఏర్పడితే.. ఆ వెంటనే సంబంధం లేని రీతిలో సమాధానాలు చెప్పినట్లుగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు.. దేశంలో సూటిగా.. ముఖం పగిలేలా ప్రశ్నలు అడుగుతారన్న పేరున్న జర్నలిస్టులను తనకు దగ్గరగా రానివ్వని మోడీ.. ఎంపిక చేసిన వారికి.. ఎంపిక చేసిన ప్రశ్నల్ని మాత్రమే ప్రశ్నించే వైనం ఇప్పుడో బోరింగ్ గా తయారైందన్న మాట వినిపిస్తోంది.అంతేకాదు.. ప్రధానమంత్రిని ఎలాంటి ప్రశ్నలు వేయాలి? ఇంటర్వ్యూ సందర్భంగా రిపోర్టర్ ఎలా వ్యవహరించాలి? ఎలాంటి తీరును ప్రదర్శించాలన్న విషయాన్ని వ్యాసాల రూపంలో పబ్లిష్ అవుతున్న తీరు చూస్తే.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇంటర్వ్యూ అంటే.. అదో ఫార్సులా తయారైందన్న విమర్శ వినిపిస్తోంది. ఇంతకూ ఎప్పుడూ ఇంటర్వ్యూలు ఇవ్వని మోడీ.. ఈసారి అందుకు భిన్నంగా రియాక్టు అవుతూ.. ఇంటర్వ్యూలు ఎందుకిస్తున్నారన్న ప్రశ్నకు లభించే సమాధానం ఒక్కటే. తన వాణిని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న తపన. తన పట్ల ప్రజలు పాజిటివ్ గా రియాక్టు కావాలన్న ధోరణి మోడీలో అంతకంతకూ ఎక్కువ అవుతున్న వైనం ఆసక్తికరంగా మారిందన్న మాట చెప్పక తప్పదు.

# పంజాబ్‌లో కాంగ్రెస్,ఆప్ మధ్యే పోటీ



న్యూఢిల్లీ,లోక్‌సభ ఎన్నికల సమరాంగణం ముగింపునకు వస్తున్నది. ఏడు దశల పోలింగ్‌లో భాగంగా శనివారం ఆరో విడత ఎన్నికలు ముగియగా.. ఇక చిట్టచివరి విడతలో జూన్ 1న 8 రాష్ట్రాలు/యూటీలలోని 57 స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. వీటిలో బీహార్ (8), హిమాచల్‌ప్రదేశ్ (4), జార?ండ్ (3), ఒడిషా (6), పంజాబ్ (13), యూపీ (13), పశ్చిమ బెంగాల్ (9) చండీగఢ్ (1) స్థానాలకు ఎన్నికలు జరగనున్నది. వీటిలో పంజాబ్, హిమాచల్ ప్రదేశ్‌లోని మొత్తం స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరుగుతున్నది. ఈ రెండు రాష్ట్రాలలో గత ఎన్నికల్లో హిమాచల్‌లో కాషాయపార్టీ క్లీన్ స్వీప్ చేయగా.. పంజాబ్‌లో కాంగ్రెస్ 8, బీజేపీ 2, శిరోమణి అకాలీదళ్ 2, ఆప్ 1 స్థానం గెలుచుకున్నాయి.

**హిమాచల్‌లో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ**

ఈసారి ఈ రెండు రాష్ట్రాల్లో పరిస్థితి భిన్నంగా ఉన్నది. హిమాచల్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. అక్కడ నాలుగు స్థానాలనూ చేజిక్కించుకోవాలన్న పట్టుదలతో ఉన్నది. ఆ రాష్ట్రంలో జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా అక్కడి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడేలా బీజేపీ ప్రోత్సహించిందనే ఆరోపణలు ఉన్నాయి. సంఖ్యా బలం లేకున్నా పోటీకి నిలబడింది. ఆ తర్వాత ఆ పార్టీ వాళ్లే కాంగ్రెస్ ప్రభుత్వానికి మెజారిటీ లేదని కూలదోసేలా ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ అధిష్ఠానం వెంటనే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టింది. పార్టీ ఫిరాయించిన వాళ్లపై స్పీకర్ అనర్హత వేటు వేశారు. దీంతో బీజేపీ పాచిక అక్కడ పనిచేయలేదు.అనర్హత పడిన ఆరు అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికలతో పాటు నాలుగు లోక్‌సభ స్థానాలకు జూన్ 1న పోలింగ్ జరగనున్నది. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రియాంక గాంధీ అన్నీ తానై వ్యవహరించారు. ఇప్పుడు కూడా లోక్‌సభ ఎన్నికలతో పాటు, అసెంబ్లీ ఉప ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే కూడా హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్, సీనియర్ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వలె లోక్‌సభ ఎన్నికల్లోనూ విజయం సాధించేలా నేతలంతా ఐక్యతా రాగం వినిపిస్తున్నారు. దీంతో గత ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేసిన కమలనాథులు ఇప్పుడు వాటిని నిలబెట్టుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు.

**పంజాబ్‌లో బీజేపీ, అకాలీదళ్‌లది అస్తిత్వ పోరాటమే**

పంచ నదుల రాష్ట్రంగా పేరొందిన పంజాబ్ రాష్ట్రంలో ఈసారి పోటీ ఆసక్తిగా ఉన్నది. ఈ రాష్ట్రంలోని మొత్తం జనాభాలో 30 శాతానికి పైగా ఎస్సీ జనాభా ఉంటుంది. దీంతో ఇక్కడ బీఎస్పీ ప్రభావం కూడా ఉంటుంది. మరోవైపు ఎన్డీఏ కూటమిలో అకాలీదళ్ ఉన్నప్పుడు భారీ విజయాలు సాధ్యమయ్యాయి. కానీ ఈసారి విడిగా పోటీ చేస్తుండటంతో ఆపార్టీలకు అంత అనుకూల పరిస్థితి లేదు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ కు ముందు ఇండియా కూటమి సీట్ల సర్దుబాటు విషయంలో బెంగాల్‌లో టీఎంసీ, ఢిల్లీ, పంజాబ్‌లలో ఆప్‌తో సఖ్యత కుదరలేదు. మమతా ఒంటరిగా పోటీచేయడంలో, జేడీయూను ఇండియా కూటమి నుంచి బైటికి తీసుకురావడంతో బీజేపీ నేతలు సఫలమయ్యారు. దీన్నే కారణంగా చూపెట్టి కూటమి విచ్ఛిన్నం కోసం బీజేపీ ప్రయత్నం చేసింది. అయితే ఆప్, కాంగ్రెస్ చర్చల ద్వారా సీట్ల సర్దుబాటు అంశాన్ని పరిష్కరించుకున్నాయి.పంజాబ్, ఢిల్లీలలో ఆప్ అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. ఢిల్లీలో సీట్ల సర్దుబాటు విషయంలో ఇరు పార్టీల నేతల మధ్య అంగీకారం కుదరడంతో ఢిల్లీలో ఆప్ 4, కాంగ్రెస్ 3 స్థానాలకు పోటీ చేయాలని నిర్ణయించాయి. ఇదే సమయంలో పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వాలు విడిగా పోటీ చేయడానికే మొగ్గు చూపాయి. రెండుపార్టీల రాష్ట్ర నాయకుల విజ్ఞప్తి మేరకు విడిగానే పోటీ చేస్తున్నాయి. స్నేహపూర్వక పోటీగానే ఇరు పార్టీల అధిష్ఠానాలు చూస్తున్నాయి. ఏడు ఎనిమిది స్థానాల్లో చతుర్ముఖ పోటీ ఉంటుంది అంటున్నారు. కానీ అక్కడ ప్రధాన పోటీ ఇండియా కూటమిలోని ఆప్, కాంగ్రెస్ మధ్యే ఉంటుందనేది ప్రస్తుతం అక్కడ కనిపిస్తున్న వాతావరణాన్ని బట్టి రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.బీజేపీ, అకాలీదళ్, బీఎస్పీలు అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిలో ఉన్నాయి. అయితే బీఎస్పీ ఇతరుల విజయావకాశాలను దెబ్బతీయవచ్చు అంటున్నారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వ పనితీరుకు ఈ ఎన్నికలు పరీక్ష కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి కోలుకుని పట్టు సాధించాలని కాంగ్రెస్ పార్టీ చూస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల ఓట్లపై ఆప్ ఆధారపడుతున్నది. జాట్ రైతులు బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారు. అయితే దళితులు కొంత ఆ పార్టీకి అండగా నిలిచే అవకాశం ఉన్నదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# ఓటమి భయంతో కాంగ్రెస్ నేతలు డబ్బులు పంచుతున్నారు



నల్లగొండ : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ నేతలు డబ్బులు పంచుతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం సరికాదు. ఇది దారుణం అని మండిపడ్డారు. నల్లగొండలో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు.. పోలీస్ రాజ్యం నడుస్తోంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాగైనా గెలవాలని అరాచకాలు సృష్టిస్తోంది కాంగ్రెస్ పార్టీ. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు ఓటర్లు నడుం బిగించారు. ప్రశ్న వారిపై ఈ ప్రభుత్వం దాడులు చేస్తూ భయాందోళనకు గురి చేస్తుంది అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ప్రభుత్వం వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దెతు భారీగా పెరిగింది. పోలీసులు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా ఉండొద్దు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్త మాదిరి పని చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.


**తొలి వేటు వేసిన మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి**

ఖమ్మం - నల్లగొండ - వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఇవాళ జరుగుతుంది. ఈ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి. సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని 457 నెంబర్ పోలింగ్ బూత్‌లో ఆయన తొలి ఓటు వేశారు.ఈ పోలింగ్ బూత్ పరిధిలో మొత్తం 673 మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ ప్రారంభానికి ముందే బూత్‌కు వచ్చిన జగదీశ్ రెడ్డి తొలి ఓటు వేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది. ఈ ఎన్నికల్లో పోలైన ఓట్లను లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు మరుసటి రోజైన జూన్ 5న లెక్కించనున్నారు.

## గ్యారేజీకి మేడిగడ్డ

కరీంనగర్,తెలంగాణ ప్రాణంగా బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాక్ బీఆర్ఎస్ అధికారంలో ఉండగానే కుంగింది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ఇదీ ఒక కారణం. బ్యారేజీలోని 7వ బ్లాక్ కుంగి దాదాపు పది నెలలు కావస్తోంది. ఎన్నికలు జరగడం, ప్రభుత్వం మారడంతో ఇప్పుడు 7వ బ్లాక్ మరమ్మతులపై కాంగ్రెస్ సర్కార్ దృష్టిపెట్టింది. ఈ క్రమంలో కుంగిన గేట్లను ఎత్తే ప్రయత్నం చేస్తోంది.తాజాగా బుధవారం 7వ బ్లాక్‌లోని 16వ నంబర్ గేటు ఎత్తు తుండగా భూగర్భంలో పెద్ద శబ్దాలు వినిపించాయి. ప్రకంపనలు కూడా వచ్చాయి. దీంతో పనులు ఆపేశారు. పెద్ద శబ్దాల వెనుక ఏం జరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఏడవ బ్లాక్ పియర్ కింద భారీ బుంగ పడి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. దాని కారణంగానే గేటు ఎత్తుతుండగా శబ్దాలు వస్తున్నాయని భావిస్తున్నారు.గతంలో వచ్చిన వరదల కారణంగా బ్యారేజీ పునాదుల కింద ఇసుక కొట్టుకుపోయిందని బావిస్తున్నారు. దీనికారణంగా 12 వేల నుంచి 15 వేల క్యూబిక్ మీటర్ల పరిమాణంలో భారీ బొరియ ఏర్పడి ఉండొచ్చని జియో ఫిజికల్, జియోటెక్నికల్ పరీక్షల ద్వారా అంచనావకు వచ్చారు.

# పాపువా న్యూగినీలో కొండచరియలు విరిగిపడి.. 2వేల మంది సజీవ సమాధి



పాపువా న్యూగినీలో కొండచరియలు విరిగి పడిన ఘటనలో సజీవ సమాధి అయిన వారి సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతున్నది.. ఇప్పటికే శిథిలాల కింద నుంచి రెండు వేల మృతదేహాలను వెలికితీశారు.. శిథిలాల కింద చిక్కుకున్న వందలాది మందిని రక్షించేందుకు సహాయ కార్యక్రమాలు చేపట్టింది ఐక్య రాజ్య సమితి బృందం. ఈ మానవ మరణాలను ఈ శతాబ్ధంలోనే అత్యంత విషాద ఘటనగా అభివర్ణించింది యుఎన్ ఓ..ఇదిలా ఉంటే శుక్రవారం తెల్లవారుజామున ఈ దేశంలోని ఎంగా ప్రావిన్స్‌లోని యంబాలి గ్రామంపై మౌంట్ ముంగాల కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దెబ్బకు ఆ ప్రావిన్స్‌లో చాలా ప్రాంతాలు తుడిచి పెట్టుకుపోయాయి. తొలుత పదుల సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయని భావించారు. కానీ, భారీ భవనాలు, పంటలు కూడా వీటి కింద చిక్కుకుపోయినట్లు తేలింది. పోర్గెర మైన్‌కు వెళ్లే ప్రధాన జాతీయ రహదారి ఈ ఘటనలో తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా రవాణాకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఈ కొండచరియలు విరిగి పడిన ఘటనలో 2వేల మంది ప్రజలు సజీవ సమాధి అయ్యారని ఆ దేశంలోని నేషనల్ డిజాస్టర్ సెంటర్ సోమవారం వెల్లడించింది. దాదాపు 200 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఈ బీభత్సం సంభవించింది. కొన్ని చోట్ల 8మీటర్ల ఎత్తున శిథిలాలు కుప్పలు పడినట్లు వెల్లడించింది.ఇప్పటికీ చాలా చోట్ల కొండచరియలు విరిగిపడుతుండటంతో.. శిథిలాల కిందే ఉండిపోయిన క్షతగాత్రుల ప్రాణాలకు, సహాయక చర్యల్లో పాల్గొంటున్న బృందాలకు సవాల్‌గా మారింది. సహాయ కార్యక్రమాలను ఐక్యరాజ్య సమితి స్వయంగా పర్యవేక్షిస్తున్నది.

# కవిత బెయిల్ విచారణ వాయిదా



హైదరాబాద్,లిక్కర్ స్కామ్ కేసులో కవిత బెయిల్ పిటిషన్ రేపటికి వాయిదా పడింది. జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ చేపట్టగా.. సీబీఐ, ఈడీ కేసుల్లో దాఖలైన బెయిల్ పిటిషన్లపై రేపు విచారణ జరగనుంది. ఈ కేసులో బెయిల్ కోరడంతో పాటు అరెస్టు, రిమాండ్‌ను కవిత సవాల్ చేశారు. ఎమ్మెల్సీ కవిత తరఫున ఇవాళ విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. కవిత అరెస్టులో దర్యాప్తు సంస్థలు చట్టాన్ని ఉల్లంఘించాయని ఆరోపించారు.

కవిత తరఫు న్యాయవాది విక్రమ్ చౌదరి పలు కీలక విషయాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కవితపై కఠిన చర్యలు తీసుకోబోమంటూ సుప్రీంకోర్టులో ఈడీ అండర్ టేకింగ్ ఇచ్చిందని.. కవిత వేసిన రిట్ పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న కారణంగా విచారణ ముందుకు సాగడం లేదని ఈడీ సుప్రీంకోర్టుకు లేఖ రాసిందని తెలిపారు. తాము ఇచ్చిన అండర్ టేకింగ్ తదుపరి వాయిదా వరకే అని చెప్పారు.సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉండగానే 41(ఏ) ప్రకారం సమన్లు జారీ చేశారని ఆయన గుర్తు చేశారు. సీఆర్పీసీ 161 ప్రకారం మొదట నోటీసులు ఇచ్చినవారు, తర్వాత 41(ఏ)కు ఎందుకు మారారో తెలియదన్నారు. సుప్రీంకోర్టులో విచారణ జరిగుతుండగానే ఈడీ బృందం కవిత ఇంట్లో ఉందని తెలిపారు. అదే రోజు ఈడీ కవితను అరెస్టు చేస్తున్నట్టు ప్రకటించిందన్నారు. ఇదిలా ఉంటే.. జ్యుడీషియల్ కస్టడీలో ఉండగానే కవితను ప్రశ్నించాలంటూ సీబీఐ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌ను కోర్టు అంగీకరించింది. కానీ కవితకు మాత్రం ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. సీఆర్పీసీ నిబంధనల ప్రకారం సీబీఐ ప్రశ్నించాలంటే కవిత వాదన కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. ఆ తర్వాత కనీసం అరెస్ట్ వారంట్ కూడా లేకుండానే సీబీఐ అరెస్టు చేసిందని తెలిపారు.ఇది ఇలా ఉంటే కవిత తరఫు న్యాయవాది విక్రమ్ చౌదరిని జస్టిస్ స్వర్ణకాంత శర్మ ప్రశంసించారు. ఫలితం ఎలా ఉన్నా వాదనలు చాలా బాగా వినిపిస్తున్నారని జడ్జి మెచ్చుకున్నారు. . రేపు మధ్యాహ్నం కౌంటర్ వాదనలు వినిపిస్తామని ఈడీ కోర్టుకు తెలిపింది.

## సంపాదకీయం

మంగళవారం 28-05-2024ఖ

# ప్రశ్నకు పట్టం తెలంగాణ భద్రం

తెలంగాణలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముగిసినప్పటికీ ఇంకా ఎన్నికల వేడి తగ్గలేదు.రాష్ట్ర శాసనసభలోని సుమారుగా మూడింట ఒక వంతు అంటే 34 అసెంబ్లీ నియోజకవర్గాలను ప్రభావితం చేసే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోరు ఇంకా మిగిలే ఉండటమే దీనికి కారణం.

రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ కాంగ్రెస్ ఈ ఉప ఎన్నిక బరిలో అసలైన పోరు మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి పోటీ పడుతున్న చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న మధ్యేనన్నది జగమెరిగిన సత్యం. ఐదు తమ పాలననే రెఫరెండమని పార్లమెంట్ ఎన్నికల్లో తీర్పు కోరిన కాంగ్రెస్.. ఈ ఎన్నికల్లోనూ పాత పాటే పాడుతోంది. గులాబీ కంచుకోటను కైవసం చేసుకోవాలనే ఏకైక లక్ష్యంతో ఓ గాడిదల తీన్మార్ మల్లన్న ప్రచార భారమంతా మోస్తున్నది. 2021లో జరిగిన సాధారణ ఎన్నికల్లో అప్పటి కేసీఆర్ సర్కార్‌ను లక్ష్యంగా చేసుకుని ముప్పేట దాడి చేస్తూ.. ప్రశ్నించిన గొంతుకపై విషం చిమ్మిన మల్లన్నను పట్టభద్రులు ఆనాడే తిరస్కరించారు.పెద్దల సభ గౌరవాన్ని తగ్గించే కుట్రకు కాంగ్రెస్ తెరలేపింది. 'నేను ఇచ్చిందే నినాదం.. నేను చెప్పిందే విధానం' అంటూ నయా నయంగా చెలామణి అవుతున్న స్వయం ప్రకటిత మేధా వి మల్లన్నకు టిక్కెట్ కేటాయించి పెద్దల సభ గౌరవాన్ని ఆ పార్టీ మంట కలిపింది. తులసి వనంలోకి గంజాయి మొక్కను పంపాలనుకుంటున్నారు కాంగ్రెస్ పార్టీకి పట్టభద్రులు బుద్ధిచెప్పాలి.పెద్దల సభకు ఎంతో ఘనమైన చరిత్ర ఉన్నది. వివిధ రంగాలకు చెందిన మేధావులకు చట్టసభల్లో కల్పించాలనే ఉద్దేశ్యంతో పార్లమెంట్‌లో రాజ్యసభను, రాష్ట్ర అసెంబ్లీలో శాసనమండలిని రాజ్యాంగకర్తలు ఏర్పాటు చేశారు. అందుకనుగుణంగా గతంలో చుక్క రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వర్‌రావు, కపిలవాయి దిలీప్ కుమార్, రామచందర్‌రావు లాంటి మేధావులు శాసనమండలికి నాయకత్వం వహించారు. కానీ, గొప్ప ఆశయంతో ఏర్పాటైన ఈ సభలు రాజకీయ పార్టీలకు పునరావాస కేంద్రాలుగా మారిపోతుండటం శోచనీ యం. ఎందరో మహానుభావులు అడుగుతున్న సభకు ఒక యూట్యూబ్ ఛానల్ ద్వారా బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు ప్రజలను ప్రోత్సహించే వ్యక్తిని కాంగ్రెస్ పోటీలో నిలిపి ఈ విష సంస్కృతిని మరింత ముందుకుతీసుకెళ్లాలని చూస్తున్నారు. పట్టభద్రులైన మేధావు లు విజ్ఞతను ప్రదర్శించాలి. పెద్దల సభకు గద్దలను రానీయకుండా అడ్డుకోవాలి.'నిజం గడపదాటేలోపే అబద్ధం ప్రపంచాన్ని చుట్టేస్తుంది' అని పెద్దలంటారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, కేసీఆర్‌పై వ్యక్తిగతంగా దాడిచేసిన తీన్మార్ మల్లన్న సరిగ్గా అదే పని చేశా రు. విష ప్రచారం చేస్తూ నాటి సంక్షేమ సర్కార్‌పై బురదజల్లారు. ఆ అబద్ధపు ప్రచారాలను నమ్మిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. ప్రజల కష్టాలపాలు చేసింది. ప్రశ్నించే గొంతుకగా చెలామణిలో ఉన్న మల్లన్న ఏ వేదిక ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిందో పట్టభద్రులు ఆలోచించాలి. ముఖ్యంగా జాబ్ క్యాలెండర్, పరీక్ష ఫీజు లేకుండా దరఖాస్తుల స్వీకరణ, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా, గురుకుల ఉద్యోగార్థుల సమస్యల గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదన్న పట్టభద్ర సోదరులు పరిగణలోకి తీసుకోవాలి.ప్రశ్నించడం పక్కనపెడితే తన యూట్యూబ్ ఛానల్ ద్వారా రైతులపై తీన్మార్ మల్లన్న అక్కసు వెళ్లగక్కారు. 'రైతుబంధు వేయలేదని ఎవరైనా అడిగితే చెప్పుతో కొడతా' అని అన్నదాతలను అవమానించారు. అలాంటి వ్యక్తి పట్టభద్రుల ఎమ్మెల్సీగా అర్హుడా? యూట్యూబ్ ఛానల్ వీక్షణల కోసం బాధిత వర్గాల కష్టాలను ఆసరాగా చేసుకుని అంగీలాగు సిద్ధాంతం నుంచి విలాసవంతమైన జీవితం గడిపే స్థాయికి ఎలా ఎదిగారనేది పట్టభద్రులు, మేధావులకు ఎప్పుడో అవగతమైంది.ఇది గ్రహించిన మల్లన్న 'ఓటేసి గెలిపిస్తే ఎమ్మెల్సీగా శాసనమండలికి పోతా.. ఓడిస్తే శ్మశానానికి పోత' అని బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మొదలుపెట్టాడు. అందుకే కుటిల రాజకీయాలు చేస్తున్న మల్లన్న అవకాశవాదాన్ని తిప్పికొట్టాలి. 'ఎమ్మెల్సీగా గెలిపిస్తే నా గౌరవ వేతనంతో విద్యార్థులు, నిరుద్యోగుల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తానని' చెప్తున్న ఉన్నత విద్యావంతుడు, రైతు బిడ్డ ఏనుగుల రాకేష్‌రెడ్డికి పట్టం కట్టాల్సిన అవసరం ఉంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ రాజకీయ అవసరాలకు తెలంగాణను వాడుకుంటాయే తప్ప నిజాన్ని బాగుచేయవు. ఆ పార్టీలకు తెలంగాణ పట్ల ప్రత్యేకమైన అభిమానం ఏమీ ఉండదు. బీఆర్ఎస్, తెలంగాణది పేగు బంధం. అందుకే తెలంగాణ ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారిని, సమస్యలను పరిష్కరించేవారినే ఎన్నుకుందాం. పట్టభద్రులుగా విజ్ఞతను చాటుకుందాం.

# జనసునామితో తీవ్ర నష్టం !

న్యూఢిల్లీ,భారతదేశ జనాభా అధికారికంగా 140కోట్లు..అప్పనంగా వచ్చి చేరిన వారు, లెక్కలు సరిగా కట్టకపోవడం కలిపితే ఇంకో ఐదారు కోట్లు చేరుతుంది. ఇంతమంది జనాభాకు ఎన్ని తిండిగింజలు అవసరం అవుతాయి.. ఎన్ని రకాల పప్పుధాన్యాలు, నూనెలు ఎంత అవసరమో అన్నది ముఖ్యం. అలాగే వీరందరికీ గూడు కూడా ముఖ్యమే. కానీ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా జనాభాకు తగ్గట్లుగా ప్రణాళికలు వేయడం లేదు. అలాగే ఈ మానవులను ఉపయోగించి అద్భుతాలు సృష్టించవచ్చని కూడా ఆలోచించడం లేదు. కేవలం కొందరిని గుర్తించి వారికి వండివార్చడమెలా అన్నదే ఆలోచిస్తున్నారు. అలా వండివార్చడం వెనకా పరామర్థం ఉంది. వారంతా ఓటు వేస్తారన్న నమ్మకంతో ఇలాంటి వంటావార్పులు అంటే..పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. అంతేగానీ మానవవనరులను ఉపయోగించి దేశానికి ఎలా పునాదులు వేయాలో అన్న ఆలోచనలు నేతల్లో కానరావడం లేదు. ఐదేళ్ల పదవీకాలం కోసం పోరాటం.. ఆ తరవాత మరో ఐదేళ్లకు ప్రణాళికలతో భారత ఎన్నికల తంతు సాగుతోంది. అందుకే మనదేశంలో చదువుకున్న వారికి ఉద్యోగాలు రావడం లేదు. చదువుకోలేని వారికి ఉపాధి దక్కడం లేదు. ఉచితాలు పొందేవారు హాయిగా ఉంటున్నారు. ఇలాంటి చర్యల కారణంగా దేశం ఏటేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి, అడుగులు ముందుకు వేయడం లేదు. చైనాతో పోలిస్తే..మానవ వనరుల వినియోగంలో భారత్ ఎప్పుడూ వెనకబడే ఉంటోంది. మానవ వనరుల వినియోగానికి సంబంధించి సరైన ప్రణాళికలు ప్రభుత్వం వద్ద లేవు. దేశంలో ఉన్న సహజ వనరులతో పాటు మనావ వనరులను జోడించాలన్న ఆలోచన ఏ ప్రభుత్వానికి కూడా లేకుండా పోయింది. ద్రవ్యోల్బణం,ప్రపంచ వ్యాప్తంగా మాంద్యం, అంతర్జాతీయంగా భౌగోళికంగా, రాజకీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు వంటి సమస్యలున్నా భారత్ తన జనాభాను ముఖ్యంగా యువతను సరైన విధంగా వినియోగించుకుంటే అద్భుతమైన ప్రగతిని నమోదు చేయవచ్చు. అంతర్జాతీయ సంస్థలు, నిపుణులు కూడా దీనిని విశ్లేషిస్తున్నారు. అయితే ఉపయోగం మాట అలా వుంచితే జీవన పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయి. మనదేశంలో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉంటున్నది. ప్రభుత్వపరంగా ఎదురవుతున్న వివక్ష, నిర్లక్ష్యం వల్ల కూడా పెద్ద సంఖ్యలో అవిద్య, ఆకలిదప్పులకు లోనవుతున్నారు. పెరిగిపోతున్న వృద్ధ జనాభాకు అవసరమైన వైద్య చికిత్సలను అందించటం చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పలు ధనిక దేశాల్లో ఇప్పుడు ఈ సమస్య ఉన్నది. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకైతే ఈ వ్యయాన్ని భరించటం దాదాపుగా అసాధ్యం అనే చెప్పాలి. దీంతో మన దేశంలో జనాభా వృద్ధి తప్ప అభివృద్ధి కానరావడం లేదు. నేటికి ఆకలి దప్పులు, అనారోగ్యం తప్పడం లేదు. రాజకీయ వ్యవస్థ మాత్రమే బాగు పడుతోంది. తమకు అనుకూలంగా చట్టాలు చేసుకోవడం, అవసర మైతే తుంగలో తొక్కడం అన్న చందంగా మన వ్యవస్థ సాగుతోంది. భారతదేశ జనాభాలో సగం మంది 30 ఏండ్లలోపు వారే అని గణాంకాలు చెబుతున్నాయి. అంటే, దాదాపు 72 కోట్ల మందితో కూడిన యువశక్తి ఉన్న దేశం మనది. ప్రపంచంలో ఏ దేశం వద్దా ఇంతటి యువశక్తి లేదు. సరైన విద్యను అందించటం ద్వారా, ఉద్యోగ నైపుణ్యాల కు సంబంధించి నిరంతర శిక్షణ ఇవ్వటం ద్వారా యువశక్తి ప్రతిభ సామర్థ్యాలను దేశం ఉపయోగించుకోవచ్చు. అందుకు మనదగ్గర సహజవనరులకు కూడా కొదువ లేదు. భూమి,నీరు పుష్కలం గా ఉన్నాయి. వీటిని వినియోగించుకుంటే దేశం ఎంతగానో పురోగమిస్తుంది. చైనాను అధిగమించి భూగోళం మీద అత్యధిక జనాభా రికార్డు సృష్టించామని చెప్పుకునే ముందు దానితోపాటు వచ్చే సమస్యల పైనా దృష్టిపెట్టాలి. ఆ సమస్యల పరిష్కారానికి దీర్ఘకాలిక ప్రణాళి కలు అవసరమవుతాయి. ప్రజలకు నాణ్యతతో కూడిన జీవనాన్ని ఇవ్వటానికి అవసరమైన ధృఢమైన నిర్ణయాలు, మెరుగైన విద్య, వైద్యం, నైపుణ్యాలు, ఉద్యోగాలు అవసరమవుతాయి.




వీటన్నింటిపై ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తుల స్థాయిలో సమగ్రమైన కార్యాచరణ జరుగాలి. అయితే అధిక జనాభా ఉండటం కూడా సమస్యే తప్ప మరోటి కాదు. దానితో ఉండే సమస్యలు దానికున్నాయి. జనాభాను దేశానికి పరిమితమైన అంశంగా కాక, అంతర్జాతీయంగా ప్రభావం చూపే అంశంగా గుర్తించాలి. జనాభాకు తగ్గట్టుగా ఆహారధాన్యాలు, ఆవాసాలు, గాలి,నీరు అవసరం కూడా. ముఖ్యంగా వాతావరణ మార్పులు కీలకమైనవి. భూమ్మీద జీవ వైవిధ్యానికి ఎదురవుతున్న సవాళ్లపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ప్రతికూల వాతావరణ మార్పుల వల్ల ప్రజల వలసలు రానున్న రోజుల్లో విపరీతంగా పెరిగిపోయే అవకాశం ఉన్నదని ఈ సంస్థ చెప్తున్నది. అధిక జనాభా వల్ల నివాసయోగ్యమైన ప్రాంతాలు కుదించుకు పోతున్నాయి. దీవులు, తీరప్రాంతాలు మునిగిపోతున్నాయి. మనుగడ కోసం వన్యప్రాణులకు, మనుషులకు మధ్య ఘర్షణ పెరిగే ప్రమాదం ఏర్పడుతున్నది. అడవుల నరికివేత, కొండలు, గుట్టలు కొట్టేయడం వల్ల పర్యావరణ సమతులతతులత్య దెబ్బతింటోంది. మంచి నీళ్లు, గాలి తగ్గుతున్నాయి. ఇవన్నీ ఏవో కాకిలెక్కలు కావు. ప్రపంచ వ్యాప్తంగా తరచూ వెలువడుతున్న పరిశోధనల నివేదికలు, అధ్యయనాలు చేస్తున్న హెచ్చరికలు. అత్యధిక జనాభా ఉన్న దేశంగా భారత్ వీటిని విస్మరించ రాదు. కచ్చితంగా వీటిపై అధ్యయనం జరిపి, తక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఏ విషయం లోనూ జాగ్రత్తలు తీసుకోవడం లేదు. అధికా జనాభా విస్ఫోటనంలో మనం ముదున్నాం. చైనాను అధిగమించాం. దీనిని కట్టడి చేసకోవాల్సి ఉంది. జనాభా నియంత్రణ అన్నది యుద్ధప్రాతిపదికన సాగాల్సి ఉంది. ప్రస్తుతం ఆర్థిక వృద్ధి రేటు దాదాపు ఆరు శాతంగా నమోదవుతున్నది. మార్పుల కారణంగా కావచ్చు..ఆహార లభ్యత కావచ్చు..ఉన్నత జీవన ప్రమాణాలు కావచ్చు.. గత శతాబ్ద కాలంలో ఔషధ రంగంలో చోటుచేసుకుంటున్న అత్యాధునిక మార్పుల వల్ల కావచ్చు..మానవ జీవితకాలం దాదాపు రెట్టింపయ్యింది. 2019లో దేశ జనాభాలో అరవై ఏండ్లు లేదా అంతకన్నా ఎక్కువ వయసున్న వారు పది శాతమే. కానీ, 2050 నాటికి వారి సంఖ్య 19.6 శాతానికి పెరుగుతుంది. అంటే, మరో 25 ఏండ్లపాటు మన వద్ద తిరుగులేని యువశక్తి ఉన్నప్పటికీ, వృద్ధుల సంఖ్య కూడా తక్కువేమీ ఉండదు. వీరి సంఖ్య దాదాపు 30 కోట్లకు చేరుకుంటుంది. వీరందరికీ మంచి జీవనాన్ని కల్పించటం సవాల్ లాంటిదే. ఇకపోతే తాజా అంచనాల ప్రకారం ఆయుః ప్రమాణం మరింత పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని అంటున్నారు. తరచూ ఏదో ఒక చికిత్స తీసుకునే వృద్ధ జనాభాతోనే తమకు ఎక్కువ లాభం కాబట్టి, మానవ ఆయుః ప్రమాణం పెరుగుదల లో ఔషధరంగం పాత్ర కూడా లేకపోలేదన్న వాదనలున్నాయి. పెరుగుతున్న జనాభా వల్ల భూమి, అడవులు, జల వనరులు, గాలి వంటి సహజ వనరులపై తీవ్రమైన ఒత్తిడి పడుతోంది. ఇప్పటికే పర్యావరణ సమస్య తీవ్రంగా ఉంది. ఇవన్నీ ప్రభుత్వాలు తీవ్రంగా అధ్యయనం చేయాల్సిన అంశాలు. అప్పుడే మన సమస్యలను మనం పరిష్కరించుకోగలమని పాలకులు గుర్తించి నడుచుకోవాలి.

# పడకేసిన పాలమూరు లిఫ్ట్..

మహబూబ్ నగర్, : పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కేసీఆర్ సర్కార్ ఎంతో ప్రతిష్ఠాత్మాకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులను అనుకున్న సమయం లో పూర్తి చేయడం లో విఫలం చెందింది. 2015 జూన్‌లో అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ ఈ ప్రాజెక్టు కు శంకుస్థాపన చేశారు. ఇదేళ్ల లో ప్రాజెక్టు పనులు పూర్తి చేసి సాగు, తాగు నీరు అందిస్తానని కేసీఆర్ ప్రకటించారు.2023 వరకు కేసీఆర్ సీఎం గా ఉన్నా ప్రాజెక్టు పనులు పూర్తి చేయడం లో విఫలమయ్యారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు హడావిడి గా ఒక్క పంపు ప్రారంభించి ప్రాజెక్టు పనులు పూర్తి అయినట్లు కేసీఆర్ చెప్పిన మాటలు అంతా బోగస్ అని తేలింది. ఎక్కడి పనులు అక్కడ పెండింగ్ లో పెట్టి పనులు పూర్తి అయినట్లు ప్రకటించి ఓట్లు దండుకోవాలని చూసిన కేసీఆర్ ప్రయత్నం జిల్లా లో చెల్లలేదు. కేసీఆర్ సర్కార్ వల్లే ఈ ప్రాజెక్టు కు గ్రహణం పట్టిందని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ప్రచారం చేసి సక్సెస్ అయ్యారు. పాలమూరు ప్రజలు కేసీఆర్‌ను పక్కన పెట్టి కాంగ్రెస్ కు పట్టంకట్టారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే పెండింగ్ ప్రాజెక్టు లు పూర్తి అవుతాయనే ఉద్దేశం తో ఇక్కడి ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు.కాంగ్రెస్ సర్కార్ అధికారం లోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా పాలమూరు %-% రంగారెడ్డి ప్రాజెక్టు పై ఇంకా దృష్టి పెట్టలేదని తెలుస్తోంది. జిల్లాకు చెందిన రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి గా బాధ్యతలు చేపట్టాకా ప్రాజెక్టు పనులు వేగం పుంజుకుంటాయని అందరూ అనుకున్నారు.కానీ ఇప్పటికీ కాంగ్రెస్ సర్కార్ ఈ లిఫ్ట్ పనులను కొనసాగించడం లో ఆసక్తి కనబరుస్తలేదనే అభిప్రాయాన్ని జిల్లా ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.ఇదేళ్ల పూర్తి కావాల్సిన ప్రాజెక్టు పనులు తొమ్మిది ఏళ్ళు అయినా ఎక్కడి పనులు అక్కడే నిలిచి పోయాయి.

ప్రాజెక్టు పుట్టుపూర్వోత్తరాలు

హైదరాబాదు కు తాగు, పారిశ్రామిక అవసరాలకు నీరు, నాగర్‌కర్నూలు, మహబూబ్‌నగర్, వికారాబాదు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో తాగు, సాగునీరు అందించే లక్ష్యం తో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం లోని ఎల్లూరు వద్ద శ్రీశైలం జలాశయం నుంచి నీటిని తోడి రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం, లక్ష్మీదేవిపల్లి వరకు పంపిస్తారు. వర్షాకాలంలో 60 రోజుల పాటు వరద ఉండే రోజుల్లో రోజుకు 1.5 టిఎంసి చొప్పున మొత్తం 90 టిఎంసి నీటిని ఎత్తిపోయాలనేది ప్రాజెక్టు లక్ష్యంగా ఉంది.శ్రీశైలం జలాశయం నుంచి ఐదు అంచెల్లో ఎత్తిపోసి 670 మీటర్ల ఎత్తున ఉన్న లక్ష్మీదేవిపల్లి జలాశయానికి నీటిని చేరుస్తారు. ప్రాజెక్టులో భాగంగా మొత్తం 5 లిఫ్టులు, 6 జలాశయాలు నిర్మిస్తున్నారు. రూ. 35,200 కోట్ల వ్యయమయ్యే ఈ ప్రాజెక్టుకు 2015 జూన్ 10 న తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రాజెక్టును రెండు దశల్లో నిర్మాణ పనులు చేపట్టారు. మొదటి దశలో మొత్తం నీటిని తరలించడానికి పంపుహౌసులు, జలాశయాలు, పైపులైన్లు, కాలువలు, సొరంగాలు నిర్మించి, తాగునీటి అవసరాలు , పారిశ్రామిక అవసరాలు



తీర్చేందుకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తారు. రెండవదశలో సాగునీటిని అందించేందుకు అవసరమైన కాలువల పనులు చేపడుతారు.

నీటి పంపింగ్ ఇలా

శ్రీశైలం జలాశయం నుంచి నీటి ని ఎత్తి పోసేందుకు నార్లపూర్ వద్ద జలాశయాన్ని నిర్మించారు. అక్కడి నుంచి కాలువ ల ద్వారా ఏదుల జలాశయం వరకు నీటిని పంపిస్తారు. ఇక్కడి నుంచి వట్టెం, కరివేన, ఉద్ధండాపూర్, రంగారెడ్డి జిల్లా లక్ష్మి దేవి పల్లి జలాశయాలకు నీటిని పంపిస్తారు. ఏదుల, వట్టెం, కరివేన జలాశయాల పనులు ఇప్పటికీ పూర్తి అయ్యాయి.కానీ వీటి వరకు నీటిని పంపించేందుకు నిర్మించే కాలువల పనులు అక్కడక్కడ పెండింగ్ లో ఉన్నాయి.కరివేన జలాశయం నుంచి ఉద్ధండా పూర్ జలాశయం వరకు నీటిని పంపించేందుకు సుమారు తొమ్మిది కిలోమీటర్లు సొరంగం ద్వారా పంపాల్సి ఉండడం తో ఆ పనులు కూడా మధ్య లోనే నిలిచి పోయాయి.ఇవన్నీ పూర్తి అవుతే పాలమూరు జిల్లా తో పాటు మరికొన్ని జిల్లాల్లో 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. ఇంత బ్రహత్తర ప్రాజెక్టు పనులు పెండింగ్ లోనే ఉండిపోయాయి. వర్షాకాలం సమీపిస్తున్నా ప్రాజెక్టు పనుల్లో చలనం లేకపోవడం తో ఈ ఏడు కూడా పంట పొలాలకు నీరందే పరిస్థితి కనిపించడం లేదు.

మొక్కుబడిగా ప్రారంభం

2023 సెప్టెంబరు 16న నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ కంప్యూటర్ ద్వారా స్విచ్ ఆన్ చేసి పాలమూరు - రంగా రెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి ఏదుల రిజర్వాయర్‌లోకి వదిలిన కృష్ణమ్మ జలాలకు కేసీఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ రోజు ప్రారంభించిన గంట తరువాత మోటార్ల ను బంద్ చేశారు.కాలువల పనులు పూర్తి కాకపోవడంతో ప్రారంభించిన గంటకే పథకం పడకేసింది. ఎన్నికల హడావిడి కోసమే ప్రారంభించారనే ఆరోపణలు కేసీఆర్ ఎదుర్కొన్నారు. అప్పటి నుంచి ఈ పథకం పనులు నిలిచి పోయాయి. మళ్ళీ ఇప్పటి వరకు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చొరవ చూపడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

# వాయుగుండంగా బలపడిన అల్పపీడనం

చెన్నై,బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడటంతో తమిళనాడు రాష్ట్రంలోని పదిజిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో బుధవారం ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి ఈశాన్య దిశగా కదులుతూ శుక్రవారం ఉదయం వాయుగుండంగా మారింది. ప్రస్తుతం ఆ వాయుగుండం బంగ్లాదేశ్‌కు నైరుతి దిశగా 800 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. అది మరింతగా బలపడి ఈశాన్య దిశగా కదలి శనివారం ఉదయం తుఫానుగా మారి ఉత్తరదిశగా కదలి సాయంత్రానికి మరింత బలపడ నుందని వాతావరణ పరిశోధనా కేంద్రం అధికారులు ప్రకటించారు. ఈ తుఫాను ఈ నెల 26 అర్థరాత్రి మరింత ఉగ్రరూపం దాల్చి పడమటి బంగాళాఖాతం తీరం సమీపంలోని సాగర్ దీవి, కిప్పురావు మధ్య తీరం దాటనుంది. కేరళ సముద్రతీరంలో ఈశాన్య అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలోని పలు చోట్ల, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన వాయుగుండం, అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా పది జిల్లాల్లో చెదరుమదురుగా వర్షాలు కురిసే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. కన్నియాకుమారి, తిరునల్వేలి, తెన్‌కాశి, తేని, దిండుగల్, నీలగిరి, మదురై, విరుదునగర్, తిరుప్పూరు, తిరునల్వేలి జిల్లాల్లో పలు చోట్ల భారీగా, మరికొన్ని చోట్ల ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తాయి. గురువారం ఉదయం నుండి శుక్రవారం ఉదయం వరకు నమోదైన వర్షపాతం వివరాల ప్రకారం తిరునల్వేలిలో అత్యధికంగా 10 సెం.మీ.ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ పరిశోధన కేంద్రం అధికారులు పేర్కొన్నారు.బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా మారటంతో పుదుచ్చేరి సహా తొమ్మిది ఓడరేవుల్లో ఒకటో నెంబర్ సూచిక ఎగురవేశారు. చెన్నై, కడలూరు, నాగపట్టినం, ఎన్నూరు, కాట్టుపల్లి, పుదుచ్చేరి, కారైక్కాల్, పాంబన్, తూత్తుకుడి హార్బర్‌లలో ఈ సూచికలను ఎగురవేసినట్లు అధికారులు పేర్కొన్నారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నీలగిరి జిల్లా కున్నూరు సమీపంలోని ఇరువయల్ గిరిజన ప్రాంతాల్లో వరద పోటెత్తింది. ఆ ప్రాంతంలో పలు వృక్షాలు నేలకొరిగాయి. దీంతో రహదారుల్లో వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఊటీ, కున్నూరు, కోథగిరి పరిసర ప్రాంతాల్లో గురువారం ఉదయం నుండి శుక్రవారం వేకువజాము వరకు ఓ మోస్తరు వర్షం కురిసింది. ఊటీ బోట్‌హౌస్ రోడ్డుపై వర్షపు నీరు వరదలా ప్రవహించింది. ఇక రెండు రోజుల వర్షానికి కున్నూరు సమీపం ఇరువయల్ గ్రామం పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. రహదారుల్లో కూలిన చెట్లను అగ్నిమాపక దళం సభ్యులు తొలగిస్తున్నారు.

# దశాబ్ది ఉత్సవాలు

హైదరాబాద్ : ఆవిర్భావ దినోత్సవాన్ని (జూన్2వ తేదీ) ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ప్ర స్తుతం రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తి కావస్తుండడంతో పండుగను ఊరువాడలా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఆవిర్భావ వేడుకలకు సోనియా గాంధీని ఆహ్వానించాలని ఇప్పటికే రాష్ట్ర కేబినెట్ నిర్ణ యం తీసుకుంది. ఇదేపాటు అదే రో జు రాష్ట్ర గీతం, రాష్ట్ర చిహ్నం, తెలంగా ణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని ప్ర భుత్వం నిర్ణయించింది. ఈ వేడుకల్లో గీతంతో పాటు రాష్ట్ర రాజముద్ర ఆవిష్కరించే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చింది.5 నెలల్లోనే ఈ వేడుకలు జరుగుతుండగా ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1వ తేదీలోగా లోక్‌సభ ఎన్నికలు ముగియనుండగా జూన్ 4వ తేదీ వరకు పార్లమెంట్ ఎన్నికల కోడ్ దేశమంతా అమల్లో ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఈసీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవడంతో ఈ వేడుకలను కనివినీ ఎరుగని రీతిలో జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2వ తేదీ) పురస్కరించుకొని సిఎం రేవం రెడ్డి గన్‌పార్కులో అమరవీరులకు నివాళ్లు అర్పించనున్నారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించారు.పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఎంఎం కీరవాణి ఆలపించనున్న 'జయ జయహే తెలంగాణ' పాట

జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర అధికార గీతంగా 'జయ జయహే తెలంగాణ' పాటను అమల్లోకి తీసుకురావాలని దానికోసం తుది మెరుగులు దిద్దుతున్నారు. ఈ గీతాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఆలపించనున్నారు. ఈ గేయం ఉద్యమం సమయంలో విస్తృత ప్రచారం పొందింది. అందరిలోనూ స్ఫూర్తిని నింపింది. ప్రస్తుతం ఈ గేయం నిడివి సుమారు రెండు నిమిషాలకు కుదించడంతో పాటు కొన్ని మార్పులు, చేర్పులు కనిపించే సమాచారం.

రాష్ట్ర అధికార చిహ్నం, తెలంగాణ తల్లి రూపాల ఆవిష్కరణ

అలాగే సవరించిన రాష్ట్ర అధికార చిహ్నం, తెలంగాణ తల్లి రూపాన్ని కూడా ఆవిష్కరించే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ విషయంపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా జూన్ 2వ తేదీన వాటిని ఆవిష్కరించే అవకాశం ఉన్నట్టుగా అధికారవర్గాల సమాచారం.

సోనియాగాంధీకి సత్కారం

రాష్ట్ర అవతరణ వేడుకలకు ముఖ్య అతిథిగా సోనియా గాంధీని ఆహ్వానించి సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతోపాటు ఉద్యమకారులను సైతం ప్రభుత్వం సన్మానించనుంది. సన్మానం చేయాల్సిన ఉద్యమకారుల జాబితాను ప్రభుత్వం ఇప్పటికే సిద్ధం చేసినట్లుగా ఉంది.

కొత్త పథకం లేదా ఆరు గ్యారంటీల్లో ఒక దానిని ప్రకటించే..

మరో ఆరు గ్యారంటీల్లో లేదా మరేదైనా కొత్త పథకం లేదా పాలసీని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యోచనలో ప్రభుత్వం ప్రకటించిన సమాచారం. ఇప్పటికే టిఎస్ పేరును టిజిగా ప్రభుత్వం మార్చింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన బోర్డులు, వెబ్‌సైట్‌లను ప్రభుత్వం పూర్తిగా మారుస్తోంది. జిల్లా, మండలం, పంచాయతీల్లోనూ అవతరణ వేడుకలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

ఈసారి వినూత్నంగా వేడుకలు

ఈ సారి రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వినూత్నంగా నిర్వహించాలని సిఎం కోరినట్లు తెలిసింది. ఇప్పటికే ఆయన తన ఇంట్లో తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, నిపుణులతో ప్రత్యేకంగా సమావేశం అవుతారు. రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చేలా వేడుకలను డిజైన్ చేస్తున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ ఇవ్వడం వల్లే, ముఖ్యంగా సోనియాగాంధీ వల్లే రాష్ట్రం ఏర్పాటైందన్న సందేశం వాడవాడకు చేరేలా వేడుకలు జరిగేలా ఏర్పాట్లను అధికారులు చేపడుతున్నారు.

# పత్తికి మొగ్గుచూపుతున్న రైతులు

ఆదిలాబాద్, ఊహించినట్లుగానే ఈ ఏడాది కూడా జిల్లాలో పత్తి పంటే అధిక విస్తీర్ణంలో సాగు చేయవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. వరికి నీటి తడులు ఎకువగా అవసరంతో పాటు, ఖర్చుకూడా తడిసి మోపెడు అవుతోంది. కూలీల సమస్య కూడా ఉంటోంది. దీనికితోడు పత్తి తప్ప ఏ పంట వేసినా కోతుల బెడద కూడా దెబ్బతీస్తోంది. ఈ క్రమంలో రైతులు వరికన్నా పత్తి మేలని భావిస్తున్నారు.మరోవైపు రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ పత్తి విత్తన కంపెనీలు నిండా ముంచుతున్నాయి. అయితే ఈయేడు ఇప్పటినుంచే దాడులు చేసి పట్టుకుంటున్నారు. రైతులు విత్తన కొనుగోళ్లో జాగ్రత్తగా ఉండేలా హెచ్చరికలు చేస్తున్నారు. పత్తికి తోడు కంది, వరి, జొన్న, పెసర, మినుములు వంటి ఇతర పంటలను కూడా సాగు చేయవచ్చని అధికారులు సూచనలు చేశారు. ఇవి కాకుండా పోషకాహార పంటలైన చిరుధాన్యాల పంటలను సాగు చేసేందుకు ప్రత్యేకంగా చర్య లు చేపడుతున్నారు. దీనికి గాను వందశాతం సబ్సిడీపై రైతులకు చిరుధాన్యాల విత్తనాలను పంపిణీ చేయనున్నారు. ఇవి కాకుండా ఉద్యానవనశాఖ ద్వారా వివిధ రకాల కూరగాయల పంటలు సాగు అయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ముఖ్యంగా కాగజ్ నగర్, ఆసిఫాబాద్ పట్టణాలకు సమీపంలో ఉండే మండలాల్లో కూర గాయాల పంటలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. జిల్లాలో పత్తి సాగుకు సంబంధించి యేటా అంచనాలకు మించి ఉంటున్న నేపథ్యంలో సీజన్ ప్రారంభమైన తర్వాత సాగు విస్తీర్ణం కాస్తా అటు ఇటుగా మారే అవకాశాలున్నాయని చెబుతున్నారు. దుక్కులు చేస్తూ తొలకరి కోసం విత్తనాలు పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మెట్ట పంటలను పక్కన పెడితే వరి సాగులో జీలుగ పంటను నాటి రసాయన ఎరువులు రైతాంగం ఉపయోగిస్తున్నది. విత్తనాలను జిల్లాలోని మండలాల పరిధిలో ఉన్న ఆగ్రో సెంటర్లు, ప్రాథమిక సహకార సంఘాలు, సీసీ ఎం ఎస్ విక్రయ కేంద్రాల్లో అందు బాటులో ఉ ంచారు. జీలుగ విత్తనాలను కావాలనుకునే రైతాంగం సంబంధిత మండలాలకు చెందిన వ్యవసా యాధికారుల నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకొని కొనుగోలు కేంద్రాల్లో రాయితీపై ఈ విత్తనాలను పొందే వీలు కల్పించారు. అవసరమైన ఎరువులు, విత్తనాలు..వానాకాలం పంటల సాగుకు రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు జిల్లా వ్యవసాయ శాఖ కసరత్తు పూర్తి చేసింది. రైతులు ఏ విత్తనం కొనుగోలు చేసినా దుకాణాల నుంచి రశీదులు తప్పకుండా తీసుకొని భద్రపరుచుకోవాలన్నారు.విత్తనాల నాణ్య తలేని కారణంగా రైతులు పంటలు నష్టపోతే ఆ రశీదుల ఆధారంగా సదరు కంపెనీలపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# ప్రజాస్వామ్యం అపహాస్యం

అమరావతి,ఒక్క అవకాశం ఇవ్వాలని..ఒక్కసారి అధికారం ఇస్తే.. అంటూ చేసిన ప్రకటన వెనక ఉన్న కుట్రలు, కుతంత్రాలు ఎంత దారుణంగా ఉంటాయో ఎపిలో పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఎన్నికల్లో హింసను సృష్టించడం చూశాం. అధికారంలో ఉంటే ఎలా దాడులు చేయవచ్చు.. ఎలా దోచుకోవచ్చో చూశాం. అభివృద్ధి అన్నది లేకుండా రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిన వైకాపా తీరుతో ఎపి నష్టపోవడం ఖాయం. ఇప్పటికే అభివృద్ధి వెనక్కి పోయింది. రాజధాని లేకుండా పోయింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పాక్షికంగా ఎన్నికలు జరిగేందుకు అవకాశం లేకుండా చేశారు. దీనిని బట్టి ఎన్నికలకు ముందు ఏ రాష్ట్రంలో అయినా అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని తొలగించి రాష్ట్రపతి పాలన విధించాలి. అధికార యంత్రాంగాన్ని కేంద్రం ఆధీనంలోకి తీసుకోవాలి. అధికారంలో ఉండడం వల్ల ఎన్ని అరచకాలు చేయవచ్చో వైకాపా నిరూపించింది. ఈ క్రమంలో కేంద్రం చట్టం తీసుకుని రావాలి. ఎన్నికలకు ముందు రాష్ట్రప్రభుత్వాలు మనుగడలో లేకుండా చేయాలి. అప్పుడే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయి. అధికారులు చెప్పినట్లు వింటారు. కానీ ఎపిలో అధికారులు , పోలీసులు అధికార పార్టీకి కొమ్ముకాయడం వల్ల ఎన్నికలు హింసాత్మకంగా మారాయి. ఎమ్మెల్యేనే పోలింగ్ బూత్‌లో చొరబడి ఈవీఎంను పగలగొట్టడం.. దానికి సంబంధించిన వీడియో బయటకు రావడం దారుణమైన ఘటనగా చెప్పుకోవాలి. దీనికి అధికార పక్షమైన వైకాపా సాధానం ఇచ్చుకోవాలి. ఆ ఎమమెల్యేపై చర్య తీసుకోవాలి. ఈ వ్యవహారాన్ని సమర్థించుకోవడం సరికాదు. పోలింగ్ జరిగిన రోజు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి ఈవీఎంను పగలగొట్టడమే కాకుండా బయటకు వచ్చి సాగించిన హింసాకాండకు సమాధానం ఇచ్చుకోవాలి. దీనికి సంబంధించిన వీడియో ఫుటేజీ ప్రజల్లోలోకి రావడంతో అసలు నిజ స్వరూపం తెలిసింది. ఆ తర్వాతనే ఈసీ ఆదేశాలతో ఆయనను పోలీసులు అరెస్టు చేయబోతే.. కనిపించ కుండా పోవడంపై అనుమానాలు మరింత బలపడ్డాయి. ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో ఆ పార్టీ ఇరకాటంలో పడిపోయిందనే చెప్పాలి. తమ ఎమ్మెల్యే వ్యవహారాన్ని సమర్థించుకునే ప్రయత్నాల్లో ఉక్కిరిబిక్కిరవుతోంది. చంద్రగిరిలో తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటన నుంచి ప్రజల దృష్టిని మరల్చే ఎత్తుగడతో ఆ నియోజకవర్గంలో కొన్ని బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని వైకాపా నేతలు కోరడం చర్చనీయాశంగా మారింది. ఈవీఎంను పిన్నెల్లి ధ్వంసం చేస్తున్న దృశ్యాలు వీడియోలో స్పష్టంగా కనిపిస్తుంటే..దాన్ని కప్పిపుచ్చుకునేందుకు రకరకాల వాదనలను తెరపైకి తెస్తోంది. వీడియోలో ఉన్న విషయాన్ని చర్చ నుంచి పక్కకు నెట్టేందుకు అసలు ఆ వీడియో ఎక్కడి నుంచి బయటకు వచ్చిందంటూ ఆ పార్టీ నాయకులు కొత్త పల్లవిని ఎత్తుకున్నారు. ఒక ఎమ్మెల్యే ఈవీఎంను ధ్వంసం చేయడం సరైందా కాదా అనే విషయంలోకి వెళ్లకుండా.. సంబంధం లేని వాదనలతో అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. పిన్నెల్లి వెళ్లిన బూత్‌లోనే కాదు, ఇతర ప్రాంతాల్లోనూ ఈవీఎంలు ధ్వంసమయ్యాయని, వాటికి సంబంధించిన వీడియోలు బయటకు ఎందుకు రావడం లేదంటూ వైకాపా నాయకులు అడ్డంగా వాదిస్తున్నారు.మాచర్ల, సత్తెనపల్లి,గురజాల, నరసరావుపేట, పొన్నూరు, చంద్రగరి, బాపట్ల, మార్కాపురం, కుప్పం, గంగాధర నెల్లూరు, టెక్కలి, అమలాపురం, ఉరవకొండ, వేమూరు, రాయచోటి, జగ్గయ్యపేట తదితర నియోజకవర్గాల్లోని వివిధ పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహిం చాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి వైకాపా నేతలు గురువారం ఫిర్యాదు చేశారు.ఈ నియోజకవర్గాల్లో తెదేపా కార్యకర్తలు రిగ్గింగు, బూత్ క్యాప్చరింగులకు పాల్పడ్డారంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. తాము ఆరోపిస్తున్న బూత్‌లకు సంబంధించిన వీడియోలనూ బయట పెట్టాలంటూ పిన్నెల్లి వ్యవహారాన్ని పక్కదారిపట్టించే ప్రయత్నం చేసారు. అయితే ఇదంతా ఎన్నికల కౌంటింగ్ వరకు జరగవచ్చు. ఫలితాల్లో అనుకూలంగా ఉంటే ఫర్వాలేదు. లేకుంటే మరెంత హింసకు పాల్పడుతారన్నది గుర్తించి మసలుకోవాలి.

# విధానాలే ప్రధానంగా ఎన్నికల పోరాటం

న్యూఢిల్లీ,తీవ్ర స్థాయిలో జరిగిన ఎన్నికల పోరాటం ముగింపు దశకు చేరుకుంది. వచ్చే ఆదివారం లోగానే ఎగ్జిట్ పోల్స్ వచ్చేస్తాయి. స్థూలంగా రాజకీయ చిత్రం గోచరమవుతుంది. ఎందుకంటే 2024 ఎన్నికల పోరాటం వివిధ పక్షాలకు పెద్ద సవాల్‌గానే మారింది. లౌకికతత్వం, కేంద్ర పెత్తనం, మోడీ నిరంకుశ పోకడలు పెద్ద చర్చకే దారితీశాయి. తెలుగు రాష్ట్రాల్లో ఎపి ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్ మలి విజయమా లేక చంద్రబాబు నాయుడు ఎన్‌డిఎ పునరాగమనమా అన్నది దేశవ్యాపిత ఆసక్తిని చూపుతోంది. తెలంగాణలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తొలి కాంగ్రెస్ ప్రభుత్వం లోక్‌సభ స్థానాల్లో అధికారం సాధించి స్థిరపడుతుందా, బిఆర్‌ఎస్ భవిష్యత్ ఎలా వుంటుంది, బిజెపి పెరుగుతుందా అన్న అంశం కూడా ఉత్కంఠ కలిగించింది. జాతీయ స్థాయిలో బిజెపి ఎన్‌డిఎ కూటమి, కాంగ్రెస్ 'ఇండియా' వేదిక, ప్రాంతీయ పార్టీలూ వామపక్షాలూ హెూరాహెూరీగా తలపడిన ఈ పోరాటంలో ప్రజల తీర్పు ఎలా వుంటుందనేది జూన్ నాలుగున తేలిపోతుంది. పలురకాల విశ్లేషణలు, సర్వేలు, అంచనాలు, వాదోపవాదాలు, తిట్లూ శాపనార్థాలు సాగిపోతున్నాయి. బహుశా తర్వాత ఫలితాలా ఈ వాతావరణం కొద్ది రోజులపాటు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ప్రాథమికంగా మీడియా సంస్థలు, సంఘాలు, నేతల పాత్ర ఏంటి అన్నది ఇప్పుడు మనం తేరిపార చూస్తే అవకాశం ఏర్పడింది. ఫలితాలతో నిమిత్తం లేకుండా ఈ ఎన్నికల పోరాటం నేర్పిన పాఠమేంటి అన్నది చెప్పుకునే సందర్భం ఇది.

వ్యవస్థలు, విధానాల చర్చ

ఈ ఎన్నికల పోరాటం వివాదాల నుంచి విధానాల వైపు, వ్యక్తుల నుంచి వ్యవస్థల వైపు మరలించడం సైద్ధాంతిక శక్తుల తొలి విజయం. ఓసారి వెనక్కు తిరిగి చూస్తే విశ్వగురు మోడీ విజయ యాత్రలో మార్చి 'అబ్ కీ బార్ చార్ సౌ పార్' (ఈ సారి నాలుగు వందల సీట్లు) అంటూ హంగామాగా మొదలైంది. ఇప్పుడెవరూ ఆ మాట అనడం లేదు. అసలు ఆ మాటే మాది కాదు, ప్రజల నుంచి తీసుకున్నామని మోడీనే చెప్పుకోవలసిన స్థితి. బిజెపికి బాగా అనుకూలంగా మాట్లాడే సంస్థలూ వ్యక్తులూ కూడా ఏదో విధంగా మెజార్టీ వస్తుందని సరిపెడుతున్నారు. ప్రశాంత్ కిషోర్, సి ఓటర్ యోగేంద్ర దేశ్‌ముఖ్, యోగేంద్ర యాదవ్ ఇలా రకరకాల వ్యక్తులను తీసుకుంటే 300కు దగ్గరగా సరిపెడుతున్నారు. తాజాగా అంచనాలు విడుదల చేసిన యోగేంద్ర యాదవ్ కూడా బిజెపికి మెజార్టీ రాదంటూనే మిత్రపక్షాలతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేయొచ్చని చెబుతున్నారు. అమెరికా నుంచి కూడా కొందరు మేధావులు తరలి వచ్చి మోడీ విజయం అంటూ అంచనాలు ప్రకటించారు. ఆర్‌ఎస్‌ఎస్‌తో బంధమే దెబ్బ తీస్తున్న భయంతో బిజెపితో దానిపై లేదని నడ్డాతో అనిపించి మరో నాటకం నడిపించారు. మరో వంక బిజెపి యేతర ప్రభుత్వమే వస్తుందని 'ఇండియా' వేదిక నాయకులంటున్నారు. కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, జైరాం రమేష్, చిదంబరం వంటి వారు ఆ మేరకు వివరంగా ప్రకటనలు చేశారు. బిజెపికి పోటీ కాంగ్రెస్‌లో నన్న వాదనలూ తగ్గి 100-125 దాటవని చెబుతున్నారు. మరో వంక మమతా బెనర్జీ వంటి అవకాశవాదులు తాము 'ఇండియా'ను బయటి నుంచే బలపరుస్తామంటూ తదుపరి ఎత్తులకు అవకాశం అట్టి పెట్టుకుంటున్నారు. చంద్రబాబు నేరుగా పొత్తు పెట్టుకోగా జగన్ వంటి వారు తమపై మోడీ రావాలని కలలు కంటున్నారు. ఏతావాతా వీరంతా కూడా బిజెపి ప్రత్యక్షంగా, పరోక్ష దోస్తులే గనక ఎలాగో సర్కారులోకి వస్తామని మోడీ, అమిత్ షా వంటి వారు ఆశలు పెట్టుకున్నారు. వై.పి.లో సమాజ్‌వాదీ పార్టీ బాగా పుంజుకోవడం, బీహార్‌లో తేజస్వి యాదవ్ నాయకత్వంలో 'ఇండియా'కు మెరుగైన అవకాశాలు, కర్ణాటకలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో వుండటం సానుకూల అంశాలుగా భావిస్తున్నా రెండు ప్రధాన పార్టీలూ పోటీ పడే హిందీ రాష్ట్రాల్లో ఏం జరుగుతుందనేది తేలని అంశమే. మహారాష్ట్రలో వివిధ ప్రాంతీయ పార్టీలలో చీలిక పార్టీలు సృష్టించి బిజెపి కొంచెం అనుకూలత తెచ్చుకున్నట్టు కనిపిస్తుంది. తమిళనాడు, కేరళ కూడా స్పష్టంగా ఎన్‌డిఎకు అవకాశమే లేని రాష్ట్రాలుగా ఉన్నాయి. ఈ విధంగా చూస్తే మోడీ మోతకు చిల్లు పడిందనేది స్పష్టమే. అంతేగాక ఆయన విశ్వగురు ముసుగు తీసేసి నేరుగా విద్వేష వాక్కులలోకి దిగవలసి వచ్చింది. ముస్లింలకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలపై చివరకు కొంత ఎన్నికల సంఘమే స్పందించవలసి వచ్చింది. అయితే ఎన్నికల సంఘం పాత్రపై ఇప్పటికీ నీలినీడలు అలుముకునే వున్నాయి. 17సి ఫారం ప్రకారం పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్లు వేసిన వారి సంఖ్యను బహిర్గతం చేయడానికి ఎన్నికల సంఘం నిరాకరిస్తున్నది. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నేతల మతతత్వ ప్రచారాన్ని, ఇతర పార్టీల నేతల ప్రతి విమర్శనూ ఒకే గాటన కడుతున్నది. %జ్యూ% లో మాచర్ల ఘటనలతో సహా అనేక సందర్భాల్లో ఎన్నికల సంఘ వ్యవహార శైలి విమర్శల పాలైంది. తెలంగాణ క్యాబినెట్ సమావేశానికి కూడా అనుమతి లేకుండా వివక్షకు ఇచ్చింది. రేపటి తర్వాత ఈ అంశాలన్నీ ముందుకు రానున్నాయి.

ఏ.పి, తెలంగాణల దృశ్యం

ఆంధ్రప్రదేశ్ లోనైతే కేవలం టిడిపి, వైసిపి మధ్య యుద్ధంగా ఇంకా చెప్పాలంటే జగన్, చంద్రబాబు పోరాటంగా మొదలైంది. చంద్రబాబు అరెస్టు, కేసుల తర్వాత ఇది పరాకాష్టకు చేరింది. ఈ మధ్యలో బిజెపి, ఎన్‌డిఎలో భాగమైన జనసేన పవన్ కళ్యాణ్ అసలు కేంద్రం ఊసే లేకుండా కేవలం వైసిపి వ్యతిరేక ఓట్లు చీలనివ్వకపోవడం అంటూ కొత్త పాట తెచ్చారు. బిజెపితో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నా విడిగా లౌకిక పార్టీలా ఆయనతో కలవవచ్చనే పల్లవి కొన్ని వైపుల



నుంచి వినిపించింది. జగన్‌తో ఆస్తి వివాదం కారణంగా దూరమైన షర్మిల తెలంగాణ నుంచి ఎపి కాంగ్రెస్‌లోకి ప్రవేశించారు. ఈ పరిస్థితుల్లోనే సిపిఎం ఇతర లౌకిక ప్రజాస్వామికవాద శక్తులతో కలసి బిజెపితో జట్టు కట్టిన టిడిపి కూటమి, నిరంతరం బలపర్చే వైసిపి రెంటినీ ఓడించాలనే విధానంతో 'ఇండియా' ఆవిర్భావానికి కృషి చేసింది. ఈ కోరికనే వామపక్షాలూ కాంగ్రెస్ కలసి పోరాడాయి. రాజధానికి సహాయం, ప్రత్యేక హెూదా, విశాఖ ఉక్కు, పోలవరం, విభజన హామీలు, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ వంటి అంశాలు తెర మీదకు వచ్చాయి. ఆఖరుకు షర్మిల కూడా చంద్రబాబు, జగన్ బిజెపికి లోబడిపోయారనే అంశం చెప్పారు. పోలింగ్ చివరి దశలో మల్లికార్జున ఖర్గే, సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి రాజా వంటి వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంతో ఎన్నికల పోరాట స్వరూపం మారింది. ముస్లిం రిజర్వేషన్లపై మోడీ బిజెపి వైఖరిని చంద్రబాబు, జగన్ ఉభయులూ తోసిపుచ్చవలసి వచ్చింది. విశాఖ ఉక్కుపై ఎన్నికల ఫోకస్ మారిందని 'హిందూ' వంటి పత్రిక రాసింది. ఇదంతా మొదట బయలుదేరిన నాటి తీరుకు భిన్నమైన సన్నివేశమే. తెలంగాణలోనూ బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకే పరిమితమైన రాజకీయ రణ కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం (భువనగిరి మినహా) కలసికట్టుగా కదలడంతో కొత్త రూపు తీసుకున్నారు. 'ఇండియా' వేదిక, బిజెపి, బిఆర్‌ఎస్ త్రిముఖ సమరంగా మారింది. ఇదే ఇప్పుడు శాసనమండలి ఉప ఎన్నికలలోనూ కొనసాగుతోంది. గతంలో ఎవరు ఏం మాట్లాడారనే మీమాంస కన్నా లౌకిక శక్తులు దేశవ్యాపితంగా చేస్తున్న పోరాటంలో తెలంగాణ భాగం కావడం, బిజెపిని ఓడించడం కీలకమనే వాస్తవికత సిపిఎం ప్రదర్శించింది. ముఖ్యమంత్రి రేవంత్ పట్ల మెతక వైఖరి అంటూ వచ్చిన అభిప్రాయాలను స్వయంగా తోసిపుచ్చవలసి వచ్చింది. విచిత్రమేమంటే లోక్‌సభ ఎన్నికల తర్వాత రాజకీయ పునస్సమీకరణ జరుగుతుందని, రేవంత్ బిజెపిలోకి వెళతారనీ బిఆర్‌ఎస్ ఇప్పటికీ ప్రచారం చేస్తోంది. మరో వైపున బిఆర్‌ఎస్‌లోంచి 25 మంది ఎంఎల్‌ఎలు కాంగ్రెస్‌లోకి వెళతారని కిషన్‌రెడ్డి చెప్పారు. రాజకీయ దుమారం ఏ స్థాయిలో వుందో ఈ వీడియో చాలు. ఎ.పి లో ఎవరు అధికారంలోకి వస్తారనే దానిపై తెలంగాణలో ఎవరికి ఎక్కువ స్థానాలు వస్తాయనే దానిపైనా ఇప్పటికీ రెండు రకాల అంచనాలు హెూరాహెూరీగా సాగుతూనే వున్నాయి. ఆ జోస్యాలతో నిమిత్తం లేకుండా ఒక రాజకీయ వాతావరణం తేవడంతో వామపక్షాలు సాధించిన సత్ఫలితం. ఇందు కోసం ఇతర లౌకిక ప్రజానుకూల శక్తుల సహకారం లభించింది.

మీడియా ద్వంద్వత్వం

తెలుగు మీడియాలో మొదటి నుంచి పాలక వర్గాల ప్రాబల్యం ఏదో ఒక వర్గాన్ని భుజాన మోయడం పరిపాటి. వర్తమాన ఘట్టంలో మరీ బాహాటంగా రెండుగా చీలిన మీడియా వైసిపి, టిడిపి, బిజెపి మధ్య మొగ్గును చూపించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మీడియాపై ఆగ్రహానుగ్రహాలు బాహాటంగానే ప్రదర్శించబడుతున్నాయి. ప్రాంతీయ అధికారం తప్ప జాతీయ రాజకీయాల స్పృహ కూడా వదలిపెట్టి వారినో గెలిపించడమే లక్ష్యంగా వీరిని కొంత భాగం ఇచ్చింది. తమకు నచ్చిన, చూపిన అంశాల విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేసింది. రాజ్యాంగ అంశాలు కూడా స్థానిక రాజకీయ కోణంతోనే చిత్రిస్తూ ప్రజల దృష్టిని దారి మళ్లించింది. ఉద్యమాలనూ, బహిరంగ విషయాలను కూడా తమ ప్రయోజనాలకు అనుగుణంగా ఇతో ఇస్తూ వచ్చింది. కుల మత ధోరణులు, అసభ్య దూషణలు, అమానుష దాడులు నిత్యకృత్యంగా మారాయి. అక్రమ ధనం వికటాట్టహాసం చేసింది. సైద్ధాంతిక నిబద్ధత లేకుండా బిజెపిని మోసం చేసిన జనసేన అధినేత సినిమా అభిమానుల నేపథ్యం కూడా చర్చను పక్కదోవ పట్టించడానికి కారణమైంది. విస్తారంగా పెరిగిన సోషల్ మీడియా సోపానంగా అప్రధాన వివాదాలే సమయాన్ని బుర్రలనూ ఆక్రమించి వాతావరణాన్ని కలుషితం చేశాయి. ఇంతటి పరిస్థితిలోనూ ఎంతో కొంత చర్చ పట్టాలపై వుందంటే దానికి కారణం 'ప్రజాశక్తి' వంటి నిబద్ధ పత్రికలు, ప్రజా ఉద్యమాలు, శక్తులూపక్షం నిర్వహించిన విస్పష్టమైన పాత్ర మాత్రమే. ఎన్నికల పోరాటంలో పోలింగ్ అనంతరం కూడా ఉద్రిక్తతలు పెంచడానికి రకరకాల పాచికలు వేసినా ప్రజలు ప్రశాంతంగా కాపాడుకున్నారు. రేపు తుది తీర్పు కోరే వరకూ ఇదే చైతన్యంతో, అప్రమత్తతతో వుండాలని కోరే వరకు. పాలక సంస్థల రాజకీయ ప్రయోజనాల కోసం, పదవుల కోసం రగిలించిన వివాదాలు, సృష్టించిన వైరాలూ, వివాద విద్వేషాలు పక్కకు నెట్టి ప్రజల ఐక్యత కాపాడుకోవాలి. పదేళ్లు పూర్తి చేసుకుంటున్న విభజిత రాష్ట్రాల సమస్యలు పరిష్కరించుకుంటూ మత రాజకీయాలను ఆమడ దూరం కొట్టడానికి మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. అందుకు విరుద్ధమైన సంకుచిత పోకడలూ అల్పిష్టి తగాదాలను దూరం కొడదాం. ప్రగతిశీల శక్తుల ఐక్యతే ప్రజాస్వామ్యానికి నిజమైన రక్షణ.

# రెమాల్ తుఫాన్ బీభత్సం..14 మంది మృతి



హైదరాబాద్,రాష్ట్రంలో రెమాల్ తుఫాన్ బీభత్సం సృష్టించింది. పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. తూఫాన్ దాటికి వేర్వేరు ఘటనల్లో మొత్తం 14 మంది చనిపోయారు.పలుచోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. భారీ వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, నాగర్ కర్నూల్, నిజామాబాద్, ఆదిలాబాద్, కలిపి నల్గొండ, సిద్దిపేట, వికారాబాద్ తదితర జిల్లాల్లో గాలివాన కురిసింది. వేర్వేరు ఘటనల్లో మొత్తం 14 మంది చనిపోయారు. దీంతో మృతుల కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. వర్షాలు, ఈదురుగాలులకు రాష్ట్రంలో 14 మంది మృతి చెందారు. నాగర్ కర్నూలు జిల్లాలో 8 మంది మృతి చెందగా.. శామీర్ పేటలో చెట్టు విరిగిపడి ఇద్దరు మృతి చెందారు. మియాపూర్ లో గోడ కూలి మూడేళ్ల బాలుడు, సిద్ధిపేట జిల్లా క్షీరసాగరలో ఇద్దరు మృతి చెందారు.మృతుల్లో కోళ్ల ఫారం యజమానితో పాటు అతని కుమార్తె, ఇద్దరు కూలీలు ఉన్నారు. మల్లేష్, అతని కూతురు అనూష, కూలీలు చెన్నమ్మ, రాము మృతి చెందారు.

కూలీలు, చెన్నమ్మ, రాములు స్వస్థలం పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలను జిల్లా ఆస్పత్రికి తరలించారు. అలాగే తెలకపల్లిలో పిడుగుపాటుకు ఓ బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. నందివడ్డెమాన్ గ్రామంలో కూడా ఓ వ్యక్తి మృతి చెందాడు. మరోవైపు నాగర్ కర్నూల్, పాలెం, బిజినేపల్లి, తిమ్మాజీపేట్, చెన్నపురావుపల్లి, కల్వకుర్తి, పదర, పెద్దూరు, తూడుకుర్తి వంటి పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఇదిలా ఉండగా.. కీసరలో ఈదురు గాలులకు చెట్టు కొమ్మలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. తిమ్మాయిపల్లి నుంచి శామీర్‌పేట వెళ్లే మార్గంలో చెట్టు విరిగిపడింది. రాంరెడ్డి, ధనుంజయరెడ్డి మృతి చెందారు. రాంరెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, ధనుంజయరెడ్డి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి స్వస్థలం యాదాద్రి జిల్లా బొమ్మల రామారావుగా గుర్తించారు. సిద్దిపేట జిల్లాల్లోనూ వర్షాలకు గోడ కూలి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ములుగు మండలం క్షీరాసాగర్‌లో పౌల్ట్రీ ఫారం కుప్పకూలింది. ఇదే ఘటనలో మరో ముగ్గురు గాయపడ్డారు.

# వానాకాలం సాగుకు సన్నద్ధం

నిజామాబాద్,జిల్లాలో వానాకాలం పంటల సాగుకు వ్యవసాయాశాఖ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఈ యేడాది రుతుపవనాలు జూన్ మొదటి వారంలోనే వచ్చే అవకాశం ఉంటుందన్న వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో జిల్లా వ్యవసాయాధికారులు పంటల సాగు ప్రణాళిక సిద్ధం చేసేపనిలో ఉన్నారు. రైతుల సాగుకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో వరిసాగు ఎక్కువగా ఉన్నందు వల్ల ఈ పంటను అత్యాధునిక పరిజ్ఞానంతో పండించే విధంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఖర్చు తగ్గించి ఎక్కువ దిగుబడి వచ్చే పద్ధతులను రైతులకు వివరిస్తున్నామని తెలిపారు. జిల్లాలో వరితో పాటు ఆరుతడి పంటలను కూడా ఎక్కువమొత్తంలో సాగయ్యే విధంగా రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వానాకాలంలో రైతులకు పంటలపై అవగాహన కల్పించడంతో పాటు ఆరుతడి పంటలను ప్రోత్సహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పంటల కాలనీ ఏర్పాటులో భాగంగా వరి సాగులో అత్యాధునిక పద్ధతులను రైతులు అవలంబించేవిదంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వరిలో విత్తనాలు వెదజల్లే పద్ధతిని ప్రోత్సహించేందుకు సిద్దమవుతున్నారు. వానకాలం సీజన్‌లో సరిపడా విత్తనాలు, ఎరువులను సమకూరు స్తునే సీజన్ ప్రారంభానికి ముందే అన్ని క్లస్టర్‌ల పరిధిలో రైతులకు అత్యాధునిక పద్ధతులను వివరించేం దుకు ఏర్పాట్లను చేస్తున్నారు. విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా కొన్ని రకాల విత్తనాలు సరఫరా చేస్తున్నామని, ఇతర విత్తనాలను ప్రైవేట్ విత్తన సంస్థల ద్వారా కొనుగోలు చేసుకోవాలన్నారు. వానకాలం సీజన్‌లో ఏ పంటలు ఎక్కువగా పెరగనున్నాయో యాక్షన్ ప్లాన్‌లో పొందుపర్చారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం రైతులకు ఆరుతడి పంటల సాగును వివరించడంతో పాటు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పంటలకు అనుగుణంగా విత్తనాలను సమకూర్చాలని ప్రభుత్వానికి పంపిన ప్రణాళికల్లో పేర్కొన్నారు. జిల్లాలో పత్తి సాగును కొత్తగా మొదలుపెడుతున్నందు వల్ల అవసరమైన విత్తనాలను ప్రణాళికలో పొందుపర్చారు. వెదజల్లే పద్ధతికి ప్రోత్సాహం జిల్లాలో వచ్చే వానాకాలం సాగు కోసం వరిలో వెదజల్లే పద్ధతిని ప్రోత్సహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. వ్యవసాయంలో ఖర్చు తగ్గించడంతో పాటు దిగుబడి పెంచడంలో భాగంగా ఈ పద్ధతిని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

# మరో అంకం

న్యూఢిల్లీ, దేశంలో నిరుద్యోగం పెరుగుతున్నా..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోలేక పోతున్నా బిజెపిలో అంతర్మథనం జరగడం లేదు. ఎందుకిలా అవుతుందో అన్న ఆలోచన చేయడం లేదు. పట్టాలు పట్టుకుని రోడ్డెక్కుతున్న నిరుద్యోగల సంఖ్య ఏటా కోట్లకు చేరుతోంది. తాజా గణాంకాలే ఇందుకు నిదర్శనం. ఘతన వహించిన ప్రధాని మోడీ నిరుద్యోగం గురించి మాట్లాడడం లేదు. ఐఐటిల్లో చదివి పట్టాలు పుచ్చుకున్న వారికే ఉద్యోగాలకు దిక్కులేకుండా పోయింది. ఇక మిగతా కాలేజీల్లో చదివిన వారి సంగతి ఎలా ఉంటుందో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. దేశంలో విద్యా సంస్థల్లో ఐఐటిలకు ప్రత్యేక స్థానం ఉంది. ఐఐటిల్లో చదివిన వారికి మంచి ఉద్యోగాలు, లక్షల్లో వేతనాలు ఉ ంటాయని వింటుంటాం. కానీ, ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితులు వెలుగుచూస్తున్నాయి. దేశంలోని వివిధ ఐఐటిల్లో విద్యనభ్యసిం చిన విద్యార్థుల్లో ఈ ఏడాది దాదాపు 38 శాతం మందికి క్యాంపస్ ఉద్యోగాలు దక్కలేదు. దేశంలో 61 శాతం పోస్ట్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు దక్కలేదు. ఐఐటి కాన్పూర్ పూర్వ విద్యార్థి ధీరజ్సింగ్ సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా సేకరించిన సమాచారంలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. ఈ ఏడాది మొత్తం 23 ఐఐటి క్యాంపస్ ల్లో దాదాపు 8 వేల మంది అంటే 38శాతం మందికి ఐఐటి విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని తేలింది. 2024లో 21,500 మంది విద్యార్థులు ఉద్యోగాలు కోసం నమోదు చేసుకోగా, కేవలం 13,400 మంది మాత్రమే ఉద్యోగాలు సాధించారు. మిగతా వారు 38 శాతం ఇంకా కొలువుల కోసం అన్వేషిస్తున్నట్లు వెల్లడైంది. రెండేళ్ల క్రితం నాటితో పోలిస్తే ఈ పరిస్థితి దాదాపు రెట్టింపు అయినట్లు ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. పాత తొమ్మిది ఐఐటిల్లో ఈ ఏడాది 16,400 మంది విద్యార్థులు ఉద్యోగాల కోసం నమోదు చేసుకోగా, వారిలో 6,050 మందికి అంటే 37 శాతం మందికి ఇంకా ఉ ద్యోగాలు దక్కలేదు. కొత్త 14 ఐఐటిల్లో అయితే ఈ పరిస్థితి మరింత క్షీణించింది. 5,100 మంది ఉద్యోగాలు కోసం నమోదు చేసుకోగా, ఇంకా 2,040 మందికి కొలువులు రాలేదని తేలింది. గతేడాది ఖరగ్‌పూర్ ఐఐటిల్లో 33 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని ధీరజ్ సింగ్ పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాల్లో సంక్షోభ పరిస్థితుల కారణంగా ఇంకా ఉద్యోగాలు రాని విద్యార్థులు ఒత్తిడి, ఆందోళన, నిస్సహాయతతో ఉన్నారని ఆయన తెలిపారు. ఉద్యోగాలురాని విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావడం దేశంలోని అత్యుత్తమ ఇంజినీరింగ్ కళాశాలల్లో అనిశ్చిత స్థితిని సూచిస్తుంది. దాదాపు 61 శాతం పోస్ట్‌గ్రాడ్యుయేట్‌లు ఇప్పటికీ చోటు చేసుకోలేదు. ఇది ప్రధాన కళాశాలలు, యువ గ్రాడ్యుయేట్లు ఎదుర్కొంటున్న ఎన్నడూ లేని విధంగా ఉద్యోగ సంక్షోభం నెలకొందని ధీరజ్ సింగ్ తెలిపారు. ఐటి ఢిల్లీలో గత ఐదేళ్లలో 22 శాతం మంది విద్యార్థులకు ఉ ద్యోగాలు దక్కకపోగా, 2024కు వచ్చేసరికి 40 శాతం మందికి అదే పరిస్థితి ఎదురైంది. గత రెండేళ్లలో 600 మందికి ఉద్యోగాలు దక్కలేదు. 2022 నుంచి 2024 వరకు పాత తొమ్మిది ఐఐటిల్లో నమోదు చేసుకున్న విద్యార్థుల సంఖ్య 1.2 రెట్లు పెరగ్గా, ఉద్యోగాలు సాధించనివారి సంఖ్య 2.1 రెట్లు పెరిగింది. అలాగే, నూతన ఐఐటిల్లో నమోదిత విద్యార్థుల సంఖ్య 1.3 రెట్లు పెరిగింది. కానీ ఉద్యోగాలు దక్కని విద్యార్థుల సంఖ్య కూడా 3.8 రెట్లు పెరిగింది. ఈ సంక్షోభం విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ఈ ఏడాది ఆరుగురు ఐఐటి విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, అనేక మంది తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పలు నివేదికలు పేర్కొం టున్నాయి. ఇది పాలకుల నిర్లక్ష్యం, దూరదృష్టి లోపంగా చూడాలి. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇవ్వడంలో మనం ఎందుకు విఫలం అవుతున్నామో అధ్యయనం చేయాలి. అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలి.

# టిడిపి మహానాడుకు సెలవు

విజయవాడ,ఏటా మేనెల 27, 28 తేదీల్లో టిడిపిమహానాడుకు భారీగా ఏర్పాట్లు జరిగేవి. మూడ్రోజులపాటు అట్టహాసంగా మహానాడు సాగేది. దివంగత ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మహానాడు సాగేది. ఎన్టీఆర్ ఉన్నప్పటి నుంచే ఇది మొదలయ్యింది. టిడిపి అధికారంలో ఉన్నా, లేకున్నా మహానాడులో ఎలాంటి లోటులేకుండా సాగేది. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. ఈ తేదీలకు నాలుగు రోజుల తరవాత ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయి. దీంతో టిడిపి శ్రేణులంతా కౌంటింగ్ ఏర్పాట్లపై దృష్టి సారించాల్సి రావడంతో ఈ యేడు మహానాడును వాయిదా వేశారు. కేవలం గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు, రక్తదానాలు వంటివి చేయాలని టిడిపి అధినాయకత్వం నిర్ణయించింది. గతేడాది తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వేదకయ్యింది. ఏటా మహానాడు పర్వదినం సందర్భంగా జిల్లాలన్నీ పసుపుమయం అయ్యేవి ప్రతి ఇంటి నుంచి జనం తరలి రావాలని ఇచ్చిన పిలుపు ఇచ్చేవారు. నేపథ్యంలో ఎవరికి వారు పసుపు తోరణాలు, ఫెక్సీలు, జెండాలు ఏర్పాటు చేసేవారు. మహానాడు కార్యక్రమాలు నిర్వహించడానికి

# మేడిగడ్డ పనులు షురూ..



హైదరాబాద్,సాగునీటి రంగంలో ప్రయోగశాలగా మారిన మేడిగడ్డ మరమ్మతుల ప్రక్రియలో మరోకొత్త కోణం ఆవిష్కరణ కానుంది. సమస్యాత్మక 7వ బ్లాక్ పునాదులకు అదనపు శక్తిని అందించేందుకు పునాదుల్లో ఉక్కు ఫలకలను దించేందుకు నీటిపారుదల శాఖ నిర్ణయించింది.ప్రపంచంలోని పలు ఇంజనీరింగ్ సంస్థలతో సంప్రదింపులు జరిపిన ఇరిగేషన్ డిపార్టు మెంట్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. రెండు ఇంచుల మందంతో తొమ్మిది మీటర్ల లోతులోకి 7వబ్లాక్ చుట్టు పునాదుల్లోకి ఉక్కు ఫలకలను దించితే పునాది పటిష్టంగా ఉండటంతో పాటుగా నీటి ఊటల నియంత్రణ జరగనున్నట్లు నీటిపారుదల శాఖ నిర్ణయించింది. మరో రెండురోజుల్లో ఉక్కుఫలకల పనులు ప్రారంభం కానున్నట్లు సమాచారం.మేడిగడ్డ బ్యారేజీ 7వబ్లాక్ పునరుద్ధరణ ప్రభుత్వానికి సవాల్‌గా నిలిచింది. ఒక అడుగు ముందుకు వేస్తే వంద అడుగులు వెనక్కు వేయాల్సి వస్తుంది. నేషనల్ డ్యాంసేఫ్టీఅథారిటీ మధ్యంతర నివేదికను అనుసరించి కుంగిన 7వబ్లాక్ పనులుకొనసాగుతుంటే ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ రాష్ట్ర నీటిపారుదల శాఖ పనుల్లో శాస్త్రీయతను జోడించి ముందుకు వెళ్లుతోంది.జూన్ మొదటి వారంలోగా 7వబ్లాక్ కింగిన 18,19,20వ పియర్ల మరమ్మతులు పూర్తి కాకుంటే ఇక ఈ బ్లాక్ గోదారమ్మ ఒడిలోకి చేరే ప్రమాదం ఉండటంతో సాధ్యమైనంతవరకు పనుల్లో వేగం పెంచారు. పూణే సెంట్రల్ వాటర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్తల సూచనలు, నేషనల్ డ్యాంసేఫ్టీ అథారిటీ మధ్యంతర నివేదిక ఆధారంగా పనులు సాగుతున్నప్పటికీ ఊహించని సంఘటనలు చోటు చేసుకోవడంతో ఇంజనీర్లు మేదస్సుకు పదునుపెడుతూ పనుల్లో వేగం పెంచుతున్నారు.

నిషిద్ధ ప్రాంతంగా మేడిగడ్డ

7వబ్లాక్ 20 పియర్ దగ్గర బారీ గొయి ఏర్పడటంతో మరమ్మతులకోసం అనేక జాగ్రతలను నీటిపారుదల శాఖ తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో పరిశోధనలు పూర్తి అయ్యేంతవరకు ఇతరులను, సందర్శకులను, రాజకీయ నాయకులతో పాటు ప్రజలందరినీ మేడిగడ్డ బ్యారేజీ పరిసరాల్లో ప్రభుత్వం నిషేధించింది. గోయిలోపలికి ప్రత్యేక పద్దతిలో విద్యుత్ తరంగాలను పంపించడంతో పాటు శబ్దాలను ఎప్పటికప్పుడు రికార్డు చేసే సెన్సార్లను ఆదివారం గోయిలోలి పంపించారు.

ఈ సెన్సార్లు శబ్దతరంగాలను రికార్డుచేసిభూమిపొరల పటిష్టత,నాణ్యత, భవిష్యత్ ప్రమాదాలను అంచనావేయనుంది. ఈ నేపథ్యంలో మేడిగడ్డ బ్యారేజీలో గోదావరి నది ప్రవాహ సవ్వళ్లు మినహా ఇతర శబ్దాలు వినిపించకుండా జాగ్రతలు తీసుకుంటున్నారు. మేడిగడ్డ బ్యారేజీ తెలంగాణ వైపు పోలీసు ఔట్ పోలీసు స్టేషన్ ఏర్పాటుచేసి డ్రోన్ల పర్యవేక్షణలో ప్రతిక్షణం పర్యవేక్షిస్తున్నారు.

బుధవారంలోగా పరీక్షలు అన్నీ పూర్తిచేసి గోయి ఏర్పడిన ప్రాంతంలో పవర్ ప్రెషర్ గ్రౌటింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఇసుక,కంకర,నీరు ఒకప్రత్యేక పద్దతి ద్వారా సమస్యలు ఉత్పన్నమైన భూగర్భంలోనికి పంపించే ప్రక్రియ పవర్ ప్రెషర్ గ్రౌటింగ్ పద్దతి, బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన బ్యారేజీలకు ఈ విధానం వాటినట్లు తెలుస్తోంది.పునాదుల్లో ఉక్కుఫలక అమరిక సమస్యాత్మకమైన 7వ బ్లాక్ పునాదుల్లో నీటిఊటలను అరికట్టేందుకు, పునాదులకు అదనపు శక్తిని కల్పించేందుకు బ్యారేజీ గేట్లచుట్టు తొమ్మిదిమీటర్ల లోతు నుంచి పైవరకు ఇనుప ఫలకలను దించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ పనులు ప్రారంభం కానున్నాయి.పునాదులకు ఈ ఉక్కు ఫలకలు మరింత శక్తిని ఇవ్వడంతో పాటుగా భవిష్యత్‌లో గోయిలు ఏర్పడే ప్రమాదం ఉండదని నీటిపారుదల నిపుణులుచెప్పారు.

పరిశోధనల ఖర్చు ప్రభుత్వానిదే

కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగాలైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల సమస్యలపై పరిశోధనలకు అయ్యే ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరించింది.నేషనల్ డ్యాంసేఫ్టీ అథారిటీ, పూణ శాస్త్ర వేత్తల పరిశోధన, అవసరమైన డిజైన్లు తదితర ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది.అయితే మరమ్మతులకు అయ్యే ఖర్చు పూర్తిగా నిర్మాణ సంస్థలు ఎల్ అండ్ టీ, పీఈఎస్, నవయుగ భరించాల్సి ఉంటుందని మరోసారి నీటిపారుదల శాఖ స్పష్టం చేసింది. డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ ముగిసిందని ఎల్ అండ్ టీ చేస్తున్న వాదనలపై న్యాయవిచారణ కమిటీ ఇచ్చే తీర్పుపైనే స్పందించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మేడిగడ్డ మరమ్మతుల పనులు ఎల్ అండ్ టీ నిర్మాణ సంస్థ చేయిస్తోందని అధికారులు స్పష్టం చేశారు.

# తహసీల్దార్ నుంచి ఐఏఎస్ దాకా భారీగా బదిలీలు..

హైదరాబాద్ : ఎన్నికలు పూర్తవ్వడంతో ఇప్పుడు పూర్తిస్థాయిలో పరిపాలనపై దృష్టి సారించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలంగా ఒకేచోట పాతుకుపోయిన వారికి స్థానచలనం కలిగించనున్నారా? ఆ స్థానాల్లో సమర్థులైన అధికారులను నియమిస్తారా? ఇందుకోసం పాలనాయంత్రాంగంలో తహసీల్దార్ మొదలు సీనియర్ ఐఏఎస్ అధికారి దాకా అన్ని స్థాయుల్లో భారీ బదిలీలకు కసరత్తు జరుగుతోందా? ఈ ప్రశ్నలకు అత్యంత విశ్వసనీయవర్గాలు ఔననే చెబుతున్నాయి.జూన్ 4న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ పూర్తవ్వగానే, ఆరవ తేదీన కోడ్ ముగుస్తుంది. జూన్ 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ప్రభుత్వ యంత్రాంగంలో భారీ ప్రక్షాళన ఉంటుందని.. వరుసగా బదిలీల ఉత్తర్వులు వెలువడతాయని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి.




అవినీతిపై ఫోకస్..!

రేవంత్ సర్కారు అధికారంలోకి రాగానే.. అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)ని బలోపేతం చేసింది. ఆ శాఖలో సమర్థులైన అధికారులతోపాటు.. కోర్టుల్లో కేసులు బలంగా నిలబడి, నిందితులకు శిక్షపడేలా పకడ్బందీ చార్జ్‌షీట్లు రూపొందించే సిబ్బంది, నిందితులు బెయిల్ పిటిషన్‌తో కోర్టులను ఆశ్రయిస్తే.. శక్తిమంతమైన కౌంటర్ వేసే సామర్థ్యమున్న సిబ్బందిని ఏసీబీకి తీసుకొచ్చింది.దాంతో.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది మొదలు.. అవినీతి అధికారులపై దాడులు పెరిగాయి. ఆదాయానికి మించి ఆస్తులున్న అధికారుల అరెస్టులు కూడా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో.. కొన్ని శాఖల్లో ఉన్నతాధికారులు మొదలు మధ్యస్థాయి అధికారులను బదిలీ చేయాలని రేవంత్ సర్కారు నిశ్చయించినట్లు తెలుస్తోంది.

సుదీర్ఘకాలం ఒకేచోట ఉన్నవారు..

గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు బదిలీలు జరిగినా.. ఒకేచోట తిష్టవేసిన వారిపై సర్కారు ఇప్పుడు దృష్టిసారించింది. కొత్త జిల్లాల విభజన సమయంలోనూ 'ఆర్డర్ టు సర్వ్' కింద సర్దుబాట్లు జరిగినా.. కొందరు ఒకేచోట ఉండిపోయారని గుర్తించింది. నిబంధనల ప్రకారం రెండేళ్లకు మించి ఒకేచోట పనిచేసేవారిని బదిలీ చేయాలి.ఈ క్రమంలో.. ఆర్థిక, రెవెన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్యం, పురపాలక–పట్టణాభివృద్ధి, వ్యవసాయం, విద్యుత్తు, పంచాయతీరాజ్, రోడ్లు–భవనాలు, రవాణా.. ఇలా అన్ని శాఖల్లో బదిలీలు చేపట్టేందుకు సర్కారు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఒకరిద్దరు కీలక ఐఏఎస్ అధికారులను, పెద్ద సంఖ్యలో ఐపీఎసలను బదిలీ చేయనున్నట్లు సమాచారం.పోలీసు శాఖలో ఇన్‌స్పెక్టర్లు మొదలు ఎస్పీల దాకా.. రెవెన్యూ శాఖలో తహసీల్దార్ మొదలు.. ఆర్డీవో, డీఆర్వో, కలెక్టర్ వరకూ బదిలీలు ఉంటాయని స్పష్టమవుతోంది.అటు.. పంచాయతీరాజ్ శాఖలో ఎక్స్‌టెన్షన్ అధికారులతోపాటు.. డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లు, జిల్లా పంచాయతీ ఆఫీసర్లు(డీపీవో), జిల్లా పరిషత్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్లకు స్థానచలనం తప్పదని తెలుస్తోంది. మరోవైపు.. స్టాంపులు–రిజిస్ట్రేషన్ల శాఖలో కొంత మంది సబ్–రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లు, డీఐజీలను బదిలీ చేయనుంది.ఈ శాఖలో 2023 ఆగస్టులో భారీస్థాయిలో బదిలీ జరిగాయి. కొంత మంది సబ్–రిజిస్ట్రార్లు, కింది స్థాయిలో అధికారుల బదిలీలు జరగలేదు. వీరి వల్ల సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాలకు చెడ్డ పేరు వస్తోందన్న ఆరోపణలున్నాయి.ఇలాంటివారిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని సమాచారం. వీటితోపాటు.. ఇంటెలిజెన్స్ నివేదికలు, ఉద్యోగ సంఘాల నేతలతో అంతర్గత చర్చలు జరిగిన సమయంలో సేకరించిన వివరాలను తాజా బదిలీల్లో పరిగణనలోకి తీసుకునే అవకాశాలున్నట్లు సచివాలయ వర్గాల చెబుతున్నాయి.

# సూడాన్‌కు సిటీ మొబైల్ ఫోన్లు...

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో సెల్‌ఫోన్ స్నాచింగ్ చేసి సూడాన్ దేశానికి తరలిస్తున్న అంతర్జాతీయ సెల్‌ఫోన్ చోరీ ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. సూడాన్ దేశస్థుడితోపాటు 30 మంది హైదరాబాద్‌కు చెందిన ముఠా సభ్యులను అరెస్టుచేసి వారి నుంచి రూ.2 కోట్ల విలువైన 713 స్మార్ట్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సూచన టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీపెరుమాల్ ఆదివారం మీడియాకు ఉంది.నగరంలో మొబైల్ ఫోన్ స్నాచింగ్‌లు, సెల్‌ఫోన్ దోపిడీ, సెల్‌ఫోన్ కోసం హత్యలు కూడా జరుగుతున్నాయి. సెల్‌ఫోన్ దోపిడీ ముఠాలపై నిఘా పెట్టి కొన్ని రోజుల క్రితం ఒక ముఠాను అరెస్టు చేశారు. తాజాగా ఇదే తరహాలో సౌత్, ఈస్ట్, సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు రంగంలోకి దిగి మరో భారీ నెట్‌వర్క్‌ను ఛేదించారు. హైదరాబాద్‌లో సెల్‌ఫోన్ స్నాచింగ్ చేసి సెల్‌ఫోన్ మరమ్మతులు చేసే రెస్టారెంట్‌కు విక్రయిస్తారు.అక్కడుండే టెక్నీషియన్స్ కొన్ని సెల్‌ఫోన్‌లను ధ్వంసం చేసి, ఆ ఫోన్ విడిభాగాలను అమ్మేస్తుంటారు, మరికొందరు సెల్‌ఫోన్ ఐఎంఐఐ నంబర్‌ను కూడా మార్చేసి విక్రయిస్తున్నారు. ఈ ఫోన్‌లను సూడాన్ దేశస్థుడు కొనుగోలు చేసి వాటిని అక్రమంగా తమ దేశానికి తరలిస్తారు. అరస్టైయిన వారిలో స్నాచింగ్ చేసే వారితోపాటు టెక్నీషియన్లు, ఆయా సెల్‌ఫోన్‌లను కొనుగోలు చేసి విదేశాలకు తరలిస్తున్న సూడాన్ దేశస్థుడు ఉన్నారు. తాజాగా ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో నమోదైన 27 కేసులు ఛేదించారు.

అరస్టైన ముఠా సభ్యులు

ఓల్డ్‌సిటీకి చెందిన మహ్మద్ అమ్జద్, సయ్యద్ గయాజ్ హాస్మీ, షేక్ అన్సర్, మహ్మద్ ముజఫర్, మహ్మద్ ఖలీద్, మహ్మద్ దస్తగిరి, మహ్మద్ హమీర్, అహ్మద్ ఖాన్ మహమ్మద్, సయ్యద్, ద్ సాజీద్ అలియాస్ చాపల్ సాజిద్, సయ్యద్ షరీఫ్, మహ్మద్ ముస్తాఖ్ , అలియాస్ సల్మాన్, సయ్యద్ సలావుద్దీన్ అలియాస్ అమ్ము అరెస్టయ్యారు. ఈ ముఠాలోని సభ్యులందరిపై గతంలోనూ కేసులు ఉన్నాయి. చోరీకి గురైన సెల్‌ఫోన్‌లను హైదరాబాద్‌లోని పలుచోట్ల సెల్‌ఫోన్ దుకాణదారులు తక్కువ ధరకు కొంటున్నారు.వారిలో షేక్ షాహబాజ్‌ఖాన్, మహ్మద్ ఆసిఫ్ అహ్మద్, మహ్మద్ గౌస్, మహ్మద్ అర్షద్‌మొహినుద్దీన్, మహ్మద్ నవీద్ ఉద్దీన్ సలీమ్, మహ్మద్ నజీరుద్దీన్, మహవీర్ జైన్, మహ్మద్ ఎం, షేక్



జావెద్ ఉన్నారు. ఐఎంఐఐ నంబర్లను ట్యాంపర్ చేసే సెల్‌ఫోన్ టెక్నీషియన్స్‌గా సయ్యద్ రహీమ్, మహ్మద్ అర్బాజ్ ఖాన్, నీజాముద్దీన్, ఖాన్ సాదిక్ అహ్మద్ ఉన్నారు. ఈ టెక్నీషియన్లు అబిడ్స్‌లోని జగదీశ్ మార్కెట్‌లో ఎక్కువగా ఉన్నారు. ఫోన్‌లను అన్‌లాక్ చేయడం, అంతర్జాతీయ మార్కెట్‌లో ఏమి ఉపయోగపడుతుంది, ఏది ఉపయోగపడుతుంది అనేది గుర్తించి వాటిని అక్కడే వేరు చేస్తారు.

సూడాన్‌కు తరలింపు

చోరీ చేసి వాటిలో కొన్నింటిని ఐఎంఐఐ నంబర్‌ను ట్యాంపరింగ్ చేసి బిజినెస్ వీసాపై హైదరాబాద్‌కు వచ్చి నానల్‌నగర్‌లో నివాసముంటున్న సూడాన్ దేశానికి చెందిన మహ్మద్ ముసా హస్సాన్ గామ్రాల్నాబియకు విక్రయిస్తారు. ఆయా ముఠాల నుంచి పలు దఫాలుగా సెల్‌ఫోన్లు కొంటూ తన ఇంట్లో దాచిపెట్టి వాటిని అక్రమంగా సముద్రమార్గాన సూడాన్ దేశానికి తరలిస్తాడు. అక్కడ వాటిని మార్కెట్ ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటారు. ఈ ముఠా నుంచి యాపిల్ ఐఫోన్, సామ్‌సాంగ్, వివో, రెడ్‌మి, రియల్ మీ, వన్ ప్లస్, ఒప్పొ, పొకొ తదితర కంపెనీల సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తును అదనపు డీసీపీ శ్రీనివాసరావు అనుమతిని ఇన్ షేక్ జర్ హుస్సేన్, వెంకట్‌రెడ్డి, నాగార్జున బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి.

# హోటల్‌కు వెళ్తున్నారా.. కిచెన్‌ను పరిశీలించండి..!



హైదరాబాద్,: జీహెచ్ఐసీ ఫుడ్‌లో సేఫ్టీ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. అవుట్‌సైడ్ ఫుడ్‌పైనే ఎక్కువగా ఆధారపడే ఆహార ప్రియుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇటీవల వరుస దాడులతో హోటళ్లు, రెస్టారెంట్లు, బార్‌ల నిజస్వరూపం బయటపడింది. నోరూరించే వంటకాలతో.. అలంకరణలతో ఆహార ప్రియులను తియ్యగా మోసం చేసిన హోటల్స్.. నగరవాసుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. ఇటీవల కేఎఫ్‌సీ, కృతుంగ, రెస్టో బార్‌లోనూ.. నాణ్యతలేని ఆహారం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికీ అధికారులు పలు దాడులు హోటళ్లలో ముమ్మరం చేశారు.

వీకెండ్స్.. నో డిన్నర్స్..!

ఫుడ్‌ఫ్టీ అధికారుల దెబ్బతో చాలా మంది వీకెండ్స్ డిన్నర్, లంచ్ ప్రోగ్రాంలు రద్దు చేస్తున్నారు. పిల్లలతో కలిసి బయటకు వెళ్లి సందర్శన ప్రాంతాలను వీక్షించి లంచ్, డిన్నర్‌లు ఇష్టమైన రెస్టారెంట్‌లో తినేసి ఇంటికి వెళ్తారు. కానీ ఇటీవల నగరంలో కుళ్లిన వంటకాలు హోటల్స్‌లో వడ్డిస్తున్న విషయం బయటకు రావడంతో వాళ్లంతా బయట ఆరగిస్తున్నారు. ఏ హోటల్, రెస్టారెంట్‌ను చూసినా అనుమానంగా చూసే పరిస్థితి వచ్చింది. అనారోగ్యం కొని తెచ్చుకోవడం ఎందుకని ఆలోచిస్తున్నారు.

కిచెన్‌లోకి నో ఎంట్రీ ఎందుకంటే..

సాధారణంగా హోటల్స్, రెస్టారెంట్లలో కిచెన్లను చూడాలంటే మనం అక్కడ తినొచ్చా? లేదా? అనేది అర్థమైపోతుంది. కానీ కిచెన్‌లోకి అనుమతి ఉండదు. కిచెన్ కనిపించకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకుంటారు. గడువు ముగిసిన మసాలాలు, కుళ్లిన కోడిగుడ్లు, దుర్వాసన వెదజల్లే మాంసం, గడువు ముగిసిన పన్నీరు ఇలా సర్వం కల్తీతోనే వంటకాలను తయారు చేస్తున్నారు. ఎటువంటి నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదనేది ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేస్తున్నారు.

మందుబాబులూ జరభద్రం..!

నగరంలో బార్ అండ్ రెస్టారెంట్స్, సిట్టింగ్ వైన్స్‌లో కిచెన్‌లను ఏర్పాటు చేసి మందుబాబులకు వంటకాలు అందుబాటులో ఉంచారు. అక్కడ వినియోగించే ఫుడ్‌లో కుళ్లిన ఉల్లిగడ్డలు, మసాలాలు, మాంసం, కోడిగుడ్లు తదితర వాటితో ఘుమఘుమలాడే వంటకాలను సర్వ్ చేస్తున్నారు. మందుబాబులంతా ఆల్కహాల్ తాగడంలోని మారుత పుష్కలంగా వాళ్లకు ఎలాంటి ఫుడ్ సర్వ్ చేస్తున్నారో కూడా తెలియడం లేదని అధికారులు చెబుతున్నారు. ఇటీవల కొన్ని బార్స్ అండ్ రెస్టారెంట్స్‌లో అధికారులు దాడులు చేసి కిచెన్‌లో కుళ్లిన వంటకాలను పేర్కొన్నారు. ఓవైపు మద్యం, మరోవైపు కుళ్లిన ఆహారంతో మందుబాబుల ఆరోగ్యం గుల్ల అవ్వడం ఖాయమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా వరకు బార్‌లలో ఇలాంటి దుస్థితే ఉన్నట్లు చెబుతున్నారు. అందుబాటులో వరకు అవుట్‌సైడ్ ఫుడ్ తినకపోవడమే శ్రేయస్కరమని.

నిరంతరం దాడులు చేయాలి : సంతోష్, ఐటీ ఉద్యోగి.

నగరంలో చాలా మంది బయటి ఫుడ్‌పైనే ఆధారపడుతుంటారు. ఉద్యోగాల బిజీలో పడి ఇంట్లో వంట చేయడమే చాలా మంది మరిచిపోతున్నారు. ఉదయం టిఫిన్ నుంచి రాత్రి డిన్నర్ వరకు ఇందులో ఏదో ఒక్కటి మాత్రం బయట హోటల్స్‌లోనే చేస్తున్నారు. అంతలా బయటిఫుడ్ వినియోగం పెరిగింది. అయితే ఈ విధానం అనారోగ్యాన్ని అత్యంత తొందరగా తెచ్చుకోవడమే. ప్రాసెస్డ్ ఫుడ్‌తో పిల్లలకు టిఫిన్స్, స్నాక్స్ అని చెబుతూ తినిపిస్తున్నారు. అధికారులు ఈ దాడులను కొన్ని రోజుల నుండి నిరంతరం కొనసాగిస్తూ ఉండాలి.

వామ్మో బయటి ఫుడ్డా?

మేం ప్రతి వీకెండ్‌లో ఫ్యామిలీ లేదా డిన్నర్ ప్లాన్ చేస్తుంటాం. కానీ ఇటీవల హోటల్స్, రెస్టారెంట్లలో కుళ్లిన ఆహారం బయటపడటం చూశాక భయం వేస్తుంది. ఇన్ని రోజులు మేం తింటున్నా ఆహారంలో వినియోగించినవన్నీ కాలం ముగిసినవేనా.? అనే అనుమానం వస్తుంది. రుచి కోసం ఏవేవో కెమికల్స్‌ను వినియోగిస్తున్నారు. అది ఆరోగ్యానికి చాలా ప్రమాదం. మేం వీకెండ్ డిన్నర్స్‌ను రద్దు చేసుకున్నాం. అనారోగ్యం తెచ్చుకోవడానికి సిద్ధంగా లేము. –ప్రసన్న జ్యోతి, ఆర్టిస్టు

# బిజెపి హయాంలో ప్రజల జీవితాల్లో ప్రారంభం లేదు



ఫతేగఢ్ సాహిబ్/ పాటియాలా : కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆదివారం బిజెపి తరపున కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశ ఆర్థిక వ్యవస్థ శీఘ్ర గతి వృద్ధి చెందుతుంటే ప్రజల జీవితాల్లో ఎందుకు లేదని ఆమె నిలదీశారు. ఫతేగఢ్ సాహిబ్ కాంగ్రెస్ అభ్యర్థి అమర్ సింగ్‌కు అనుకూలంగా ప్రియాంక పంజాబ్‌లో తన తొలి ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ, ప్రధాని నరేంద్ర మోడీ 'అధికారం కైవసం ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారు, బూటకపు వాగ్దానాలు చేస్తున్నారు' అని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వంపై ప్రియాంక విరుచుకుపడి, దేశంలో 70 కోట్ల మంది యువజనులు నిరుద్యోగులుగా ఉన్నారని, నిరుద్యోగిత 45 ఏళ్లలో అత్యధికమని అన్నారు.మోడీ హయాంలో ప్రభుత్వ రంగంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. 'ఆర్థిక వ్యవస్థ శీఘ్ర గతిని వృద్ధి చెందుతోందని ఆయన (మోడీ) వేదికలపై ప్రగల్భాలు పలుకుతుంటారు. ఆర్థిక వ్యవస్థ అంత వేగంగా వృద్ధి చెందడానికి, దేశంలో పురోభివృద్ధి ఉన్నట్లయితే, మీ (ప్రజల) జీవితాల్లో ఎందుకు అడగాలని అనుకుంటున్నాను. మీ పిల్లలు ఎందుకు ఉపాధి పొందడం లేదు?' అని ఆమె అన్నారు. 'మరి ద్రవ్యోల్బణం మరీ ఎక్కువగా ఎందుకు పెరిగింది? దేశశీఘ్రంగా పురోగమిస్తే ఉక్కు ఫ్యాక్టరీలు ఎందుకు మూత పడుతున్నాయి? జిఎస్‌టి విధింపు ద్వారా పరిశ్రమ ఎందుకు దుర్బలం చేస్తున్నారు?మధ్య తరగతి కోసం, మీ వెసులుబాటు కోసం ఒక్క పథకం కూడా లేదు. ప్రారంభ టివిలో మాత్రమే ప్రారంభించబడింది. కానీ మీ జీవితాలు పురోగమించడం లేదు' అని ప్రియాంక అన్నారు. బిజెపి ప్రజలను గౌరవించడం లేదు. 'వారు మీ సమస్యల గురించి మాట్లాడారు. ద్రవ్యోల్బణం కట్టడికి, నిరుద్యోగిత తగ్గింపునకు తాము ఏమి చేస్తున్నామో వారు చెప్పారు' అని ఆమె ఉదహరించారు. 'భద్రంగా ఉన్నామని పంజాబ్‌లో మహిళలు ఎందుకు భావించడం లేదో వారు చెప్పారు. పంజాబ్‌లో అంత ఎక్కువగా ఉన్న డ్రగ్ సమస్య ఎందుకు ఉంది' అని ప్రియాంక దుయ్యబట్టారు. ప్రజల గురించి మాట్లాడేది తమ పార్టీ మాత్రమేనని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అన్నారు.

# ఇదేలా సాధ్యం?

హైదరాబాద్: రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.200 కోట్ల ధాన్యం కొనుగోళ్లు జరిగితే రూ.2 వేల కోట్ల అవినీతి ఎలా సాధ్యమవుతుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు న్యాయం చేస్తున్నామని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ గౌడ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్ మాట్లాడుతూ తాలు, తరుగు విషయంలో అవినీతి చేస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేశారు.

మిల్లర్లపై రూల్స్ ప్రకారం నడుచుకుంటున్నాం...

1.30 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చెబుతున్నాయి. ఒక్క గింజ సన్న బియ్యం కూడా కొనలేదని ప్రతిపక్షాలు అంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. రూ.42 కిలోలకు సన్నబియ్యం ఇస్తే ప్రభుత్వం ఎంతైనా కొనుగోలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సన్నబియ్యంపై ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని, సన్నబియ్యంపై టెండర్ పెట్టి రద్దు చేశామని ఆయన వివరించారు. మిల్లర్లపై రూల్స్ ప్రకారం పోయే ప్రభుత్వం తమదని ఆయన చెప్పారు.

ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం మంచిది కాదు

తనపై బాధ్యతారహితమైన ఆరోపణలు ఉన్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో క్వింటాల్ ధాన్యం ధర రూ.1700ల వచ్చిందని, తమ ప్రభుత్వంలో క్వింటాల్ ధాన్యం ధర రూ.2007లు పలికిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు రూ.1,100 కోట్ల అదనపు ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు. కేంద్రీయ బండారును బ్లాక్ లిస్టులో పెట్టింది, తీసేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన దుయ్యబట్టారు. అందుకే




ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారం రాష్ట్రానికి మంచిది కాదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

సిఎం దగ్గరకు ల్యాండ్ సెటిల్‌మెంట్ కోసం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తాను రాష్ట్రంలో యూ ట్యాక్స్ వసూల్ చేస్తున్నానంటూ బిజెపి ఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వినతిపత్రాలు తీసుకొచ్చి సిఎం దగ్గరికి పోయి లోపలికి వెళ్లాక ల్యాండ్ సెటిల్‌మెంట్ అని మహేశ్వర్ రెడ్డి మాట్లాడుకున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. బిజెపి ఫ్లోర్ లీడర్ పదవి కోసం మహేశ్వర్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు పంపారని మంత్రి ఉత్తమ్. తాను వెయ్యి కోట్లు వసూలు చేశానని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి దగ్గర మాట్లాడానని, కానీ, తాను ఎవరి నయా పైసా కూడా తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. తనపై నిరాధారణ ఆరోపణలు, ఇప్పటికైనా ఇలాంటి నీచపు మాటలు మానుకోవాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com